# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 11, మార్చి 2025 | 16 పేజీలు






## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా స్థాయితో పాటు, మండల, గ్రామస్థాయి వరకు ఇదే ఒరవడిని పాటించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2లో...



## ప్రణయ్ హత్యకేసులో.. సంచలన తీర్పు

ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష

ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధించిన కోర్టు

కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పెరుమాళ్ళ ప్రణయ్ హత్యకేసులో నల్గొండ కోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. వివరాల ప్రకారం... మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యాపారి తిరునగర్ మారుతీ రావు ఏకైక కుమార్తె అమృత పట్టణానికి చెందిన దళిత యువకుడు పెరుమాళ్ళ ప్రణయ్ ని ప్రేమ వివాహం చేసుకుంది. ఇది ఇష్టం లేని అమృత తండ్రి మారుతీ రావు 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ ని దారుణంగా హత్య చెయించాడు. అప్పట్లో ఈ పరువు హత్య ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆరేళ్లకు పైగా ఎస్సి ఎస్టీ ప్రత్యేక కోర్టులో విచారణ కొనసాగగా, న్యాయమూర్తి రోజా రమణి సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ప్రణయ్ హత్య కేసులో ఎ 1గా ఉన్న మారుతీ రావు 2020 మార్చ్ నెలలో ఆత్మహత్య చేసుకోగా, ఎ 2 గా ఉన్న బీహార్ కి చెందిన సుభాష్ కుమార్ శర్మ కి ఉరి శిక్ష విధిస్తూ సంచలనతీర్పు నిచ్చింది.

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

హత్య కేసులో ఎ 6 నిందితునిగా ఉన్న మారుతీ రావు సోదరుడు తిరునగరు శ్రవణ్ కుమార్ సహా హత్యతో భాగస్వామ్యం ఉన్న మొత్తం ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రణయ్ హత్య కేసులో ఎ1 మారుతీరావు, ఎ2 బిహార్‌కు చెందిన సుభాష్ శర్మ, ఎ3 అస్గర్ అలీ, ఎ4 అబ్దుల్లా బారి, ఎ5 ఎంఏ కరీం, ఎ6 శ్రవణ్ కుమార్, ఎ7 శివ, ఎ8 నిజాంలను నిందితులుగా పేర్కొంటూ పోలీసులు ఛార్జి షీట్ దాఖలు చేశారు.

2లో..



## ఎండుతున్న.. వరి పైర్లు

బోరు మంటున్న రైతులు

తెగుళ్ల బారిన వరి పంట

పెరుగుతున్న పెట్టుబడి

తగ్గుతున్న భూగర్భ నీటిమట్టం

తగ్గనున్న దిగుబడి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఆరుగాలం కష్టించి వరి సాగు చేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. అదునులో నాట్లు వేశారు. ఆశించిన దిగుబడి వస్తుందని రైతులు ఆశపడ్డారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడం భూగర్భ నీటిమట్టం తగ్గడంతో వ్యవసాయ బోర్లు బావుల కింద వరి సాగు చేసిన రైతాంగం పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. వరి పైర్లు ఎండుతుంటే రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఏమి చేయాలో అర్థం కాక పశువుల మేతకు ఉపయోగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యవసాయ బోర్లు బావుల కింద



2లో..

## విధేయతకే పట్టం



అద్దంకిని వరించిన ఎమ్మెల్సీ

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఉద్దండ నేతల మధ్య నామినేషన్ దాఖలు

16వ పేజీలో..

భువనగిరి, మార్చి 10 ప్రభాతవార్త: విధేయతకు పట్టం కడుతూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటనను చేసింది.. దశాబ్దాల తరబడి పార్టీని నమ్ముకొని ప్రతిపక్షాల విమర్శలకు చెక్కు పెడుతూ రాజకీయ ప్రస్తావనాన్ని కొనసాగిస్తున్న అద్దంకి దయాకర్ కు ఎట్టకేలకుఫలితం దక్కింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిఅద్దంకిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారుచేసినట్లు పార్టీ



2లో..

## నకిలీ డిఎస్పి అరెస్ట్

18 లక్షలు నగదు, కారు స్వాధీనం : ఎస్పీ నరసింహ



9వ పేజీలో..

## నిజాయితీ, నిబద్ధత వైద్యులకు అత్యంత అవసరం

ఎయిమ్స్ అయిదో వార్షికోత్సవంలో పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

# ప్రణయ్ హత్యకేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి..)

కేసు విచారణ కొనసాగుతుండగానే ప్రధాన నిందితుడైన మారుతీరావు 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు. పూర్తి స్థాయి విచారణ అనంతరం న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ సోమవారము విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రణయ్ హత్య విషయమై తండ్రి బాలస్వామి మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాలస్వామి ఫిర్యాదు మేరకు ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా ఐదేళ్లపాటు వాదనలు జరిగాయి. వాదన ల అనంతరం సోమవారం నల్లగొండ కోర్టు సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వగా మిగిలిన ఆరుగురికి జీవిత ఖైదీ విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో సరియైన ఆధారాలు సేకరించి కోర్టులో చార్జిషీటు దాఖలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి విచారణ అధికారులు శ్రీనివాస్, సుధీర్ కుమార్, రాజశేఖర్ రాజు, ప్రసాద్, సైదిరెడ్డి, వీరస్వామి, మధుసూదన్, నరేందర్, మల్లికార్జునులను ఎస్పీ అభినందించారు.

# ఎండుతున్న వరి పైర్లు

(మొదటి పేజీ తరువాయి..)

సాగుచేసిన పైర్లు పూర్తిస్థాయిలో ఎండిపోయే స్థితికి చేరాయి. ఎడమ కాలువ, చెరువుల కింద సాగుచేసిన పైర్లకు కొంత మేరకు నీటి సౌకర్యము ఉండడంతో ఇబ్బంది లేకుండా పోయింది. కానీ బోర్లు బావుల కింద మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బోర్లు బావల కింద సాగుచేసిన పైర్లు పొట్ట దశలోనే ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలోనే ఉష్ణోగ్రతలు పెరిగాయి. ప్రస్తుతము రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో భూగర్భ నీటిమట్టం తగ్గుతుంది. దీంతో ప్రధానంగా బోర్లు బావల కింద సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎకరానికి 20వేల వరకు పెట్టుబడి పెట్టారు. కలుపు నివారణకు ఎన్ని మందులు వాడినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. కలుపు విపరీతంగా పెరగడం కూడా రైతులకు నష్టాన్ని కలిగించింది. ఈ క్రమంలో వరి పైరులకు పలు రకాల తెగుళ్ల సోకాయి. అగ్గి తెగులు, పాము పొడ, దోమకాటు తదితర తెగుళ్ల సోకడంతో నివారణ చర్యలు తీసుకుంటున్నారు. వివిధ రకాల మందులు పిచికారి చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో సంప్రదించి వారి సూచనలు సలహాలు పాటిస్తున్నప్పటికీ తెగుళ్ల అదుపులోకి రావడం లేదు. దీంతో పెట్టుబడి పెరుగుతుంది తప్ప తగ్గడం లేదు. ఈ క్రమంలో ఎకరానికి పెట్టుబడి మరో ఐదు నుంచి 6000 పెరుగుతుంది. రైతు భరోసా కింద కూడా 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వము పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసిన సంగతి తెలిసిందే. పూర్తిస్థాయిలో అందలేదని తామే స్వయంగా పెట్టుబడి పెట్టి యాసంగి వరి సాగు చేశామని రైతులు అంటున్నారు. పెట్టుబడి పెరుగుతున్న కొద్దీ రైతులపై ఆర్థిక భారం పడుతుంది. పెట్టుబడి పెరుగుతున్న కొద్దీ వ్యవసాయంపై రైతులు ఆశలు వదులుకున్నారు. పైర్లు ఎండుతుండడంతో బోరున విలపిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. వరి పైర్లు ఎండుతుండడంతో పశువుల మేతకు ఉపయోగిస్తున్నారు. కొందరు ఫలితం లేదని వదిలేస్తున్నారు. పెట్టిన పెట్టుబడి ఎందుకు పనికి రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం అనుకోని రీతిలో ముందుగానే ఉష్ణోగ్రతలు పెరగడం తో భూగర్భ నీటిమట్టం రోజురోజుకు అడుగంటటము రైతులకు తీరని శాపంగా పరిణమించింది. సూర్యాపేట జిల్లా ఎస్సారెస్పీ పరిధిలోని పెన్ పహాడ్, నూతనకల్, చివేముల, సూర్యాపేట మండలాల పరిధిలో నీరంధక ఎండిపోయాయి. ప్రతిపక్ష నాయకులు ఎండిన వరి పైర్లను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శలు చేశారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఎండిన వరి పైరులను ఎస్ఆర్ఎస్పీ పరిధిలో పరిశీలించి కంటనీరు పెట్టిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం స్పందించాలని రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మునగాల మండలం నేలమర్రి గ్రామానికి చెందిన సుందరయ్య అనే రైతు వరి పొలం ఎండిపోవడంతో ద్విచక్ర వాహనంతో వరి పొలంలో తిరుగుతూ నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ గ్రామాలలో బోర్లు బావుల కింద వరి సాగుచేసిన రైతాంగం పరిస్థితి అయోమయంగా తయారైంది. యాసంగి సీజన్ పై పెట్టుకున్న ఆశలు అడియాశలు అయ్యాయి. అప్పుల పాలు కాక తప్పదు అంటున్నారు. ప్రభుత్వ ము తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టింది. కానీ సాగునీరు విషయంలో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. భూగర్భ నీటిమట్టం అడుగంటిన నేపథ్యంలో సమస్య పరిష్కరించే పనిలో ప్రభుత్వము నిమగ్నమైంది. ఇది ఇలా ఉండగా సన్నధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ఎంతోమంది రైతులకు అందజేయలేదు. వానాకాలంలో ఆరుగాలంకష్టించి సన్నధాన్యాన్ని పండించగా కోట్ల రూపాయలు బోనస్ బకాయిలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఎడమ కాలువ పరిధిలో వారబందీ విధించడం కూడా రైతులకు నష్టాన్ని కలిగిస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ ఏడాది ఎడమ కాలువ, బోర్లు బావులు, చెరువుల కింద సుమారు 8 లక్షల ఎకరాల వరకు వరి సాగు చేశారు. అధికారులు రూపొందించిన ప్రణాళిక ప్రకారము వరి సాగు చేసిన రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రతి సంవత్సరము యాసంగి పంట చేతికి వచ్చేసరికి ఏదో ఒక ప్రతిభంధకము ఏర్పడుతుంది. అకాల వర్షాలు రావడం, ఈదురు గాలులు వీచడం, వడగండ్ల వాన కురవడం తదితర సమస్యలు ఏర్పడడంతో పంట దెబ్బ తింటుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసుకోక మద్దతు ధర ఇవ్వక రైతులు నష్టపోతున్నారు. ప్రస్తుత ఎడమ కాలువ కింద సాగుచేసిన పైర్లకు నీరు అందుతున్నప్పటికీ పంట చేతికి వచ్చేసరికి పరిస్థితులు ఎలా ఉంటాయని రైతులు ఊహించుకొని ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ యాసంగి వరి సాగు చేసిన రైతాంగం పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## హోలీక్రాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్




హుజూర్‌నగర్ రూరల్, మార్చి10, ప్రభాతవార్త: మహిళలు దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని హోలీ క్రాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మాడుగుల ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా యోగా పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన సి ఏచ్ వో పద్మను శాలువా, మెమెంటోతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళాభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నేటి సమాజం లో ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో ఎంతో మంది మహిళలు తమ ప్రతిభ చాటుతున్నారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకుని ఆచరిస్తున్నాయని, యోగాతో మానసిక, శారీరకవికాసం కలుగుతుందని పేర్కొన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ యశ్వంత్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని, తల్లి, చెల్లి, భార్య, స్నేహితురాలు గా అన్ని బాధ్యతలు మోస్తూ సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ నూర్జహాన్ బేగం, సూపర్‌వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, రత్నమేరి, యరగాని శివ, జి రమేష్, ప్రియాంక, విజయశ్రీ, ఝాన్సీ, ఆశాకార్యకర్త లు, హోలీక్రాస్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు గుండు ఉపేందర్, చిడిపి పుష్పరాజ్, ఎం. వెంకటయ్య, వినోదరావు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 10

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం ప్రజలు పెద్ద ఎత్తున ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను సమర్పించారు. సుమారు 100 ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులు సమర్పించగా, అందులో ఎప్పటిలాగే వ్యక్తిగత విషయాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి,ఆ తర్వాత భూములకు సంబంధించిన ఫిర్యాదులు ,ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులను సరైన విధంగా పరిష్కరించాలని, ఫిర్యాదుదారులకు ఫిర్యాదు పరిష్కారం పై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, ఒకవేళ పరిష్కారం కానట్లయితే ఎందుకు కావటం లేదో తెలియజేయాలి అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధామ్య పథకాలను ఆయా శాఖల అధికారులు మీడియా ద్వారా ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. భూములకు సంబంధించిన కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు.

# నకిలీ డిఎస్పి అరెస్ట్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకయువత నుండి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డిఎస్పి ని సూర్యాపేట పోలీ సులు అరెస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ కేసు వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.సోమవారము పట్టణంలోని శ్రీ గ్రాండ్ హోటల్ నందు ఒక వ్యక్తి అనుమానాస్పదం గా ఉన్నాడు అనే హోటల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారం పై వెంటనే శ్రీ గ్రాండ్ హోటల్ కి వెళ్ళి అక్కడ ఉన్న వ్యక్తిని అదుపు లోకి తీసుకొని బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అతనిని విచారించగా అతని పేరు బతుల శ్రీనివాస్ రావు 35 సం,,లు, నివాసం: మట్టపల్లి గ్రామం, మటంపల్లి మండలం అని తెలుపుతూ తనను తాను డి.ఎస్.పి గా పరిచయం చేసుకొని అమాయకమైన నిరుద్యోగులకు పోలీస్ డిపార్ట్మెంట్ లో, సివిల్ సప్లయ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకొని జల్సాలకు ఖర్చు పెట్టుకుంటాడు , గతంలో ఇతని పై మటంపల్లి, రాజముండ్రి 2 టౌన్, నర్సరావపేట రూరల్, త్రిపురాంతకం, మెడికొండూర్ మరియు మార్కాపురం లలో 2022 ఇదే విధంగా మోసం చేయడం తో కేసులు అయినవి జైల్ కి వెళ్ళి బెయిలు పై వచ్చి సెప్టెంబర్ 2024 నుండి మరలా కొంత మందిని ఆటో డ్రైవరు ల ద్వారా, మంగలి షాపుల ద్వారా కొంత మంది డి.ఎస్.పి గా పరిచయం చేసుకుంటాడు. అదే విధంగా కోదాడ లో ఒక అమ్మాయికి ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద రూ. 36,00,000/ (ముప్పై ఆరు లక్షలు), ఆంధ్రప్రదేశ్ లోని మార్టూరు కి చెందిన వ్యక్తి వద్ద కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానని అతని వద్ద కొంత మరియు గురజాల కి చెందిన వ్యక్తి వద్ద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు లు తీసుకొని తన జల్సాలకు ఖర్చు చేసుకోగా కోదాడ కి చెందిన అమ్మాయి ఎస్సై ఉద్యోగం కోసం ఇచ్చిన డబ్బులలో మిగిలిన డబ్బులు రూ. 18,00,000/ ( పద్దెనిమిది లక్షలు )అతని వద్ద నుండి రికవరీ చేసి అతనిని రిమాండ్ కి పంపినట్లు తెలిపారు.ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు వీర రాఘవులు, సైదులు, విద్యాసాగర్, కృష్ణ, కరుణాకర్, సైదులు, మధులను ఎస్పీ అభినందించారు.

# 30 కిలోల గంజాయి సీజ్ నిందితుడి అరెస్టు

## కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ



**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)** 30 కిలోల గంజాయి సీజ్ చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్పీ నరసింహ సోమవారము జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు.ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 35 సంవత్సరముల వయస్సు గల సను ఖిలా !! శ్రీను అనే వ్యక్తి వాళ్ళ ఏరియాలో పుల్లికొండ గ్రామానికి చెందిన పూర్ణ దగ్గర గంజాయిని తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి, కావాల్సిన వారికి కిలో ఒక్కంటికి ఎక్కువ రేటుకు అమ్ముతూ వ్యాపారం చేసేవాడు. ఈ మధ్య కాలములో మా ఏరియాలో గంజాయిని కిలో ఒక్కంటికి 1500 రూపాయల చొప్పున కొని, దూల్ పేట ఏరియా, హైద్రాబాదు లో అమ్ముకుంటే కిలో ఒక్కంటికి 10,000/ చొప్పున వస్తాయని తెలిసి, హైద్రాబాదు కు గంజాయిని తీసుకవెళ్ళి హైద్రాబాద్ లో అమ్ముకోవాలని నిశ్చయించుకుని, ఈనెల 9న పుల్లికొండ గ్రామానికి చెందిన పూర్ణ, అను వ్యక్తి దగ్గర 30 కిలోల గంజాయిని కిలో ఒక్కంటికి 1500/ రూపాయల చొప్పున కొనగా, పూర్ణ మొత్తం 15 ప్యాకెట్లు గా ప్యాక్ చేసి ఇవ్వగా, సదరు సను ఖిల !! శ్రీను వాటిని ఒక సూపర్ బస్తాలో పెట్టుకొని, ఒక లారీ ఎక్కి హైద్రాబాదు పోవడానికి ఇక్కడి వరకు వచ్చి, లారీ డ్రైవరు సైడ్ కు వెళ్తానంటే, సోమవారము సను ఖిల !! శ్రీను గంజాయి బస్తా తో యుక్తముగా లారీ దిగి, గంజాయి గల సూపర్ బస్తా ను చెట్లలో పెట్టి, హైద్రాబాదు పోవడానికి రోడ్డు ప్రక్కన నిలబడి వాహనాలు ఆపుతుండగా బ్లూ కోల్ట్ పోలీస్ వారు సదరు వ్యక్తిని అనుమానించి పట్టుకున్నారు. ఇట్టి కేసులో పుల్లికొండ గ్రామానికి చెందిన పూర్ణ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు.సను ఖిలా !! శ్రీను పై గతములో ఎలాంటి కేసులు లేవు.గంజాయి విలువ 3,00,000/ మరియు సెల్ ఫోన్ విలువ 5,000/ మొత్తం విలువ 3,05,000/ రూపాయలు ఉంటుందని అంచనా వేయడం జరిగింది. సదరు నేరస్థున్ని పట్టుబడి చేసిన దాంట్లో మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ , హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, కానిస్టేబుల్స్ శివ కోటేశ్వర్ రావు, ఎల్లారెడ్డి సతీష్ రాంబాబు, పర్యవేక్షణ చేసిన సిఐ రామకృష్ణారెడ్డిని పోలీస్ అధికారులు అబినందించినారు.

# నేరాలు-దారుణాలు

## యువతి ఆత్మహత్య

*మర్రిగూడ,10మార్చి,ప్రభాతవార్త:*



ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడన్న మనస్తాపంతో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన రాజగోని రజిత(21) అదే గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడిని ప్రేమించిందని, అతడు తన తల్లిదండ్రులు చూపిన వేరే యువతిని పెండ్లి చేసుకోబోతున్నాడని తెలిసిన రజిత మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.రజిత తండ్రి రాజగోని నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు మృతి

*మునుగోడు,10మార్చి,ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు ఇసుక ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం సమీపంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కచలాపురం గ్రామానికి చెందిన చిరగొని బాలమ్మ(58) మునుగోడు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో నివాసం ఉంటుందని, రోజుమాదిరిగానే తన గొర్రెలు మేపడానికి చొల్లేడు రోడ్డు వెంట వెళుతుండగా,ఇసుక ట్రాక్టర్ ఢీకొని మృతి చెందినట్లు తెలిపారు.బాలమ్మ కుమారుడు చిరగొని లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

# ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

## ఆదాసు విక్రమ్ మాదిగ



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 10** ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందని తప్పు చేసే వ్యక్తులపట్ల చెప్పాపెట్టు అని ఇలాంటి వ్యక్తులకు సరైన న్యాయం జరిగిందని ఆదాసు విక్రమ్ మాదిగ అన్నారు..అనంతరం మాట్లాడుతూ..మిర్యాలగూడకు చెందిన బిల్డర్ మారుతీరావు కుమార్తె అమృత, అదే పట్టణానికి చెందిన ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన ప్రణయ్ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. కానీ తండ్రి మారుతీరావుకు ఇది నచ్చకపోవడంతో ప్రణయ్ ను ఎలాగైనా హతమర్చాలని ప్రణాళిక వేశాడు. అదే అదునుగా సుఫారీ గ్యాంగ్ ను మాట్లాడిసెప్టెంబర్ 14న, 2018న ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట కత్తులతో నరికి దారుణంగా హతమార్చారు. అప్పట్లో ఇదే విషయం దేశ్యాప్తంగా అట్టుడికిపోయింది. కులసంఘాలు, విద్యార్థి సంఘాల ధర్నాలతో తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రాజకీయ దుమారాన్నిరేపాయి. మిర్యాలగూడలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రణయ్ తండ్రి పెరుమాల్లా బాలస్వామి పిర్యాదు చేశాడు. అప్పట్లో పోలీసులు 8మందిపై కేసు చేసి జైలుకు పంపించారు. అనంతరం కోర్టులో వాయిదాలపై కేసు నడుస్తూ వస్తోంది. పోలీసులు తగిన సాక్షధారాలతో 1600ల పేజీలు కలిగిన చార్జిషీట్ ను కోర్టులో దాఖలు చేశారు. ఏ1 ఉన్న మారుతి రావు ఆరోగ్యం సహకరించపోవడం, కేసులను ఎదుర్కోలేక తీవ్రమైన ఒత్తిడికి గురై హైదరాబాద్ ఖైరతాబాద్ లో వాసవిభవన్ లోని ఓ గదిలో 2020లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదే కేసు కోర్టు వాయిదాలపై వస్తూ, సోమవారం ఎస్సీ, ఎస్టీ కోర్టులో ఫైనల్ కు రావడంతో న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెలవరించారు. ఏ1 మారుతీరవావు అప్పటికే చనిపోవడంతో, ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష, రూ.1500 జరిమానా, ఏ3 అస్గర్ అలీ, ఏ4, అబ్దుల్ బారి, ఏ5 కరీం, ఏ6 శ్రవణ్, ఏ7శివ, ఏ8 నదీమ్ లకు యావజ్జీవ కారాగార శిక్షణ విధించారు.

# గ్రామీణ తపాలా జీవిత భీమా ఒక వరం

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:*



గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ తీసుకువచ్చిన జీవిత భీమా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరం లాంటిదని పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఏ ఎస్ పి రాజా నరసింహ గౌడ్ అన్నారు. సోమవారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన ముడావత్ జగన్ నాయక్ గత కొన్ని రోజుల క్రితం ఆక్సిడెంట్ లో మృతి చెందగా చనిపోయిన జగన్ నాయక్ గత 11 నెలల క్రితం హజార్ గూడెం గ్రామ తపాలా శాఖ లో జీవితభీమా చేయగా ఈ భీమా ద్వారా 8,30,470 రూపాయలను జగన్ భార్య ముడావత్ పార్వతి కి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను వినియోగించుకోవాలని, కుటుంబంలో ఎవరైనా అకాల మరణం చెందితే ఈ జీవిత భీమా ఎంతగానోఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నరసింహారెడ్డి, హజారి గూడెం బి పి ఎం శ్రీనివాస్ రెడ్డి, రామడుగు బి పి ఎం మంచికంటి శ్రీనివాస్, ఎం సయ్యద్ నుస్రత్ రఫీ, గ్రామస్తులు షేక్ జలీల్ పాషా, వీర్రాజు, జానపాటి బుగ్గయ్య, సత్యనారాయణ, చిమట బాల సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం అభివృద్ధికి కృషి

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:..*



హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని ఆలయ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు అన్నారు. సోమవారం ఆలయంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కొద్దిగా దాతలు ముందుకు వస్తున్నారని ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి ఆలయ అభివృద్ధికి సమావేశంలో తీర్మానం చేశారు. అలా అభివృద్ధికి ముందు కోసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా ఆలయంలో గంట నాదం కొనుగోలుకు హాలియా జానారెడ్డి నగర్ చెందిన నేర్మటి ప్రభాకర్ రెడ్డి 10,116 రూపాయలను విరాళంగా అందజేశారు. అనంతరం ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ముజ్జ శ్రీహరి, పిల్లి తిరుపతయ్య, బందిలి పెద్ద సైదులు, అంకి శెట్టి రమేష్, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాధవరపు నరేంద్రరావు, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, చిందే లక్ష్మణ్, కోట శ్రీనివాస చౌదరి, గద్దె నాగరాజు గంజి సాంబయ్య, పుట్ట దుర్గారావు, గాయక వాడ శ్రీమన్నారాయణ,తన్నీరు పుల్లయ్య, పుట్ట శ్రీనివాస్, పగుడోజు సైదాచారి, నాగలి నరేందర్, సురభి కిష్టయ్య, బొమ్మపాళ్ల చందు, పోలేపల్లి పునీత్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితునికి భరోసా కల్పించి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి స్నేహితులు

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:*



అనుముల మండలం హాలియా ప్రభుత్వ పాఠశాల 2005 సంవత్సరం పదవ తరగతి చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులు తన తోటి స్నేహితుడు సిహెచ్ ప్రేమ్ కుమార్ ప్రమాదవశాత్తు ఆటో ఢీకొని కాలుకు సర్జరీ కావడంతో 20 వేల రూపాయలు, 100 కేజీ రైస్ ను బాల్య మిత్రులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ ను పరామర్శించి ఆరోగ్య ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఓరుగాలా విష్ణు, మూర్తి, తకెలపల్లి రమేష్ ,కొండేటి అశోక్, కందూల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ ఘన్ శ్యామ్ తెలిపారు. సోమవారం 202526 సంవత్సరానికి గాను డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కొరకు కళాశాలలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లో, మహాత్మ జ్యోతి రావు పూలే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రచారాన్ని నిర్వహించారు. డిగ్రీ కళాశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయని, హాస్టల్ వసతులు కూడా ఉన్నట్లు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వివరించి డిగ్రీ కళాశాలలో చేరాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.యాదగిరి, సిహెచ్.రాజు, గిరిబాబు, కొండ కృష్ణ, టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# రాములు మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10** మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన కర్నాటి రాములు అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సోమవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సంతాపాన్ని తెలిపారు.



# లిఫ్టులను బంద్ చేయడం తగదు: మేదరమెట్ల .

మునగాల మార్చి 10 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఎత్తిపోతల పథకంలో వారాబంధి పేరుతో నీటిపారుదల అధికారులు బలవంతంగా లస్కర్లతోమోటార్లుబంద్ చేయడం సరైనది కాదని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరెంటు సక్రమంగా రాక, తరచూ మోటార్ల రిపేరు కారణంగా చివరి ఆయకట్టు రైతాంగానికి నీరు అందక ఇబ్బంది పడుతున్నరని అన్నారు.



ఈ నేపథ్యంలో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మోటార్లను బంద్ చేయించడం సరైంది కాదని వెంటనే ఎన్ఎస్ పి అధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని లిఫ్టులు నడిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లిఫ్టులు బంద్ చేయడం మూలంగా పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్టులను పాత పద్ధతిలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని కొక్కిరేణి లిఫ్టును బంద్ చేశారని వెంటనే లిఫ్టులను పునరుద్ధరించి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడాలని కోరారు.

## ఎండిన పంట పొలాలకు ఎకరానికి రూ 30వేల నష్టపరిహారం అందించాలి

మునగాల మార్చి 10 ప్రభాతవార్త

ఎండిన పంట పొలాలకు రూ 30,000 నష్టపరిహారం అందించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి. శ్రీరాములుఅన్నారు.మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ తలపెట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా నేలమర్రి,ఈధులవాగు తండా గ్రామాల్లో ఎండిన పంట పొలాలను సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ కమిషన్ అమలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు ఎండిన పంట



పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా పేదవారికి ఒరిగిందేం లేదని ఆయన తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఎండిన పంట పొలాలను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని లేకుంటే పెద్ద ఎత్తున రైతులతో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు,కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, జగన్నాధపురం మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకన్న. సిపిఎం పార్టీ నాయకులు బట్టుపల్లి ఉపేందర్, మండవ వెంకటాద్రి, సురభి వెంకటనారాయణ,గోపయ్య, కృష్ణ రెడ్డి, బ్రహ్మం, డివైఎఫ్ఐ,ప్రజా సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ప్రభుత్వ ప్రైవేటు ఉపాధి అవకాశాలు..



కోదాడ, మార్చి 10, ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి చదివితే ప్రభుత్వ రంగంలో ప్రైవేటు రంగంలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇండియన్ అకాడమీ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ డి మహిత పేర్కొన్నారు. సోమవారం స్థానిక కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరియర్ గేడెన్స్ అవగాహన సదస్సులో పాల్గొని ఆమె మాట్లాడారు. టెక్నాలజీ ఉపయోగించుకొని విద్యార్థులు అనేక అవకాశాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హడ్స్ రాణి, వైస్ ప్రిన్సిపల్ డా. చందా అప్పారావు , అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీ కేసులో ఇద్దరు దొంగలు అరెస్టు

అనంతగిరి మార్చి 10 ప్రభాత వార్త:

ఇంట్లో చోరీ చేసి పారారైన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మండల పరిధిలోని బొజ్జగూడెం తండా సమీపంలో గల జాతీయ రహదారిపై తన సిబ్బందితో పాటు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వాహనదారులు అనుమానస్పదంగా వెనుతిరిగి వెళ్తున్న క్రమంలో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురం శివారులోను రాయబరపు వేలాద్రి ఇంట్లో ముగ్గురు నిందితులు చొరబడి ల్యాప్ ట్యాప్ తోపాటు 18 వేల రూపాయల నగదును దొంగలించి ద్విచక్ర వాహనంపై పరారైనట్లు తెలిపారు.నిందితుల నుండి దొంగిలించిన ల్యాప్ ట్యాప్ ,18 వేల నగదును,ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.హుజూర్నగర్ కు చెందిన నిందితులు ఇటిక్యాల ఫనిచంద్,షేక్ నాగుల్ మీరా,బోయినపల్లి భానులు కాగా ముగ్గురు నిందితుల్లో ఒకరైన బానుప్రాసాద్ పరారీలో ఉండగా ఇద్దరినీ రిమాండ్ చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ లింగయ్య మృతి

అనంతగిరి మార్చి 10 ప్రభాత వార్త:

మాజీ ఎంపీటీసీ చిర్ర లింగయ్య మృతి బాధాకరమని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు.సోమవారం గొండ్రియాల గ్రామానికి చెందిన ˇ లింగయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.కాగా ఆయన పార్థివ దేహాన్ని నల్ల భూపాల్ రెడ్డి తోపాటు నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

## వైభవంగా రామాలయ పునర్నిర్మాణ వార్షికోత్సవం.

కోదాడ, మార్చి 10, ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామాలయంలో సీతారామ లక్ష్మణ హనుమ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ బోలా శంకరుడు తదితర విగ్రహాల ప్రతిష్ట జరిగి మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సోమవారం దేవాలయంలో పునర్నిర్మాణం వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ వైభవంగా నిర్వహించింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుండే ఆలయంలోని పలు దేవతా విగ్రహాలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు అర్చక స్వాములు నిర్వహించారు ఆలయ ఆవరణలో వివిధ హోమాలు పలు దేవతా కళ్యాణాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు అన్నదాన కార్యక్రమాన్ని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి దంపతులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ లు ప్రారంభించారు 5000 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని ఆలయ కమిటీ తెలిపారు ఈ కార్యక్రమంలో నాగుబండి రంగనాథ్ పైడిమర్రి నారాయణరావు పందిరి సత్యనారాయణ గరిడేపల్లి లక్ష్మణరావు , యాదా సుధాకర్,గుడుగుంట్ల సాయి, బెలిదే భరత్, వేంపటి ప్రసాద్, కల్యాణి, పోతుగంటి మాధవి భక్తులు పాల్గొన్నారు.

## సాగుచేసిన భూములన్నిటికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలి

కోదాడ, మార్చి 10, ప్రభాతవార్త:

ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకి వినతి పత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం నేటి వరకు రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు అనేక కారణాల చేత రుణమాఫీ కానీ రైతులకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులందరి రుణాలు మాఫీ చేయాలన్నారు. సాగు చేసిన భూములు అన్నిటికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ఖరీఫ్ లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటి వరకు కూడా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోస నిధులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యం హెచ్ఎంటి, సింట్లు రకం ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలన్నారు. వరి పంటలు కోతదశకు వస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య, మాతంగి గాంధీ, కొండ కోటేశ్వరరావు, లతీఫ్ రెహమాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ



నడిగూడెం, మార్చి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో సోమవారం తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశ బోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ సంబంధించిన ప్యాడ్లు పెన్నులు మరియు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ ఉపేందర్ రావ్ గారు మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షకు సిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వీరబాబు,కాసాని గోపినాథ్ గారు ,కాసాని వెంకటేష్ ,మేకల వీరేశం మరియు ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్ కుమార్, విద్యార్థి నాయకులు కాసాని వెంకటేష్, మేకల వీరేశం, పుట్టపాక ఉదయ్ యాదవ్ , కొత్తపల్లి అజయ్ , సందీప్ , వాసు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నడిగూడెం, మార్చి 10, ప్రభాతవార్త:

మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో ప్రజా సమస్యల పై సిపిఎం పోరుబాట సర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానలు అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజలకి ఎన్నికల కంటే ముందు అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సర్వేలో మండల కమిటీ సభ్యులు రేఖ తీరుపయ్య, శాఖ కార్యదర్శి సంపత్ పిచ్చయ్య, కందుల సంజీవరావు, సంపత్ గోపాల్, దామల్ల వెంకటమ్మ, సంపత్ వెంకయ్య,పుల్లయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన ప్రశ్నాపత్రాల బండిల్స్



నడిగూడెం, మార్చ్ 10, ప్రభాతవార్త:

పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. సెట్!!2 ప్రశ్నాపత్రాల బండిల్స్ సోమవారము నడిగూడెం పోలీస్ స్టేషన్ కి చేరాయి. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు కేంద్రాలకు సంబంధించి ప్రశ్నాపత్రాల బండిల్స్ బాక్సుల్లో పెట్టి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో మోతే ఎంఈఓ గోపాలరావు, నడిగూడెం ఎంఈఓ ఉపేందర్ రావు, చీఫ్ సూపర్డెంట్లు చింతలపాటి వాణి, శ్రీనివాస్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలి

*భువనగిరి ,మార్చి 10 ప్రభాతవార్త*

:ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు.సోమవారం మినీ మీటింగ్ హాల్ లో ఆర్డీవోలకు, ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులకు, ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరీలకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష ్యంగా ఉందన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్ల కు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరి లను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలో ని ఇండ్ల కు సంబదించిన వెరిఫికేషన్ ప్రక్రియ ను పూర్తి నివేదిక



సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ . శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, డి.ఆర్.డి.వో, నాగిరెడ్డి , శేఖర్ రెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డి ఈ ఈ టి. నాగేశ్వర రావు, ఎం. శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలపై కలెక్టర్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్ మార్చి 10 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి కొల్లూరి రాజయ్య అధ్యక్షతన నాయకులు మాటూరి బాలరాజు, మామిడాల బిక్షపతి,మంగ నరసింహులు, కామెడీ ఉప్పలయ్య, కళ్లెం అడవయ్య లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో రద్దు చేసిన మూడు చట్టాల స్థానంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడుతామని అన్నారు. 2024, నవంబర్ 24న విడుదల చేసిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విదానం (ఎన్పీఎఫ్ఎం) ముసాయిదాపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను కోరింది. ఈ ముసాయిదా వల్ల గతంలో రద్దయిన చట్టాలలో మార్కెట్ విధానాల రూపంలో రైతులపై రుద్దే ప్రయత్నం చేస్తుందని, రైతుల కోసం కాకుండా, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన విధానం దేశ రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ మార్కెటింగ్ విధానాల ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం ద్వారా కనీస మద్దతు ధరకు (ఎం ఎస్ పీ) చట్టబద్ధ హామీ ఇవ్వడంలో స్పష్టత లేకపోవడం రైతుల భద్రతకు ప్రధాన అడ్డంకిగా మారిందని,రైతుల ఆదాయ భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఎంఎస్పి రక్షణ లేకుండా రైతులు మార్కెట్లో ఉన్న అనిశ్చిత పరిస్థితులను అధిగమించడం చిన్న రైతులను ఇంకా అస్థిరతలోకి నెట్టివేస్తుందని ఈ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను పక్కన పెట్టి, వ్యవసాయ మార్కెటింగ్ను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకురావడమే లక్ష ్యంగా కనిపిస్తోంది. గిడ్డంగుల ప్రైవేటీకరణ ద్వారా, రైతులు తదు ఉత్పత్తులను సకాలంలో నిల్వ చేసుకునే అవకాశాలను కోల్పోతారు. ధరల అస్థిరతలో రైతులకు భద్రత ఇవ్వాల్సిన పద్ధతులు పూర్తిగా ప్రైవేట్ కంపెనీల నియంత్రణలోకివెళ్లడం వల్ల, రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధరలు పొందలేని పరిస్థితి ఏర్పడుతుంది. మార్కెట్ నియంత్రణలను తొలగించడం ద్వారా, పెద్ద సంస్థలు మార్కెట్ను పూర్తిగా ఆధీనంలోకి తీసుకోవడమే కాకుండా, రైతులపై ఆర్థిక ఒత్తిడి పెంచే పరిస్థితిని సృష్టిస్తోంది. వ్యాపారులు రైతుల ఉత్పత్తులను తక్కువ ధరకు కొనుగోలు



చేయడం, తద్వారా అధిక లాభాలను పొందే అవకాశం ఉంది.చిన్న రైతులు వ్యవసాయం నుంచి వైదొలగాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. పంటలకు సరైన ధర పొందడంలో ఇంకా ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. మార్కెటింగ్ వ్యవస్థలో కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం మరింత పెరగడం, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న వ్యవసాయ మార్కెట్ వ్యవస్థకి సంబంధించిన అంశాలపైన కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఇలాంటి విధానాలు తీసుకురావటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దేశ రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ మార్కెటింగ్ విధానాల ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. దీని స్థానంలో రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడే ఒక సమగ్రమైన మార్కెటింగ్ విధానాన్ని, రైతు సంఘాలు, నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి సరైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కనీస మద్దతు ధరకు చట్టబద్దతని కల్పించటం, మద్దతు ధర లెక్కింపులో డా. ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సు చేసినట్టుగా సి2 పైన 50శాతం కలిపి మద్దతు ధరను ప్రకటించడం, ప్రస్తుతం ఉన్న ఎపిఎంసీలలో ఆధునిక సదుపాయాలు కల్పించి బలోపేతం చేసే విధంగా గిడ్డంగులను అధునీకరించడం, వ్యవసాయ అధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం, సహకార వ్యవస్థను బలోపేతం చేయడం, మార్కెట్ రిస్క్ నుంచి రైతులను కాపాడడం లాంటి అంశాలను పరిగణన లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల కొమ రయ్య,జక్కు దయాకర్ రెడ్డి, ఆంజనేయులు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బెజాడి కుమార్, ఏశాల అశోక్,సోమన ఐలయ్య,చిరబోయిన రాజయ్య,మామిడాల సోమయ్య,నమిలి అంజిబాబు, దాసరి లక్ష్మయ్య, జిట్ట అంజిరెడ్డి, పుట్ట రమేష్, మచ్చ భాస్కర్, ఏదునూరి మల్లేష్, చిరబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరంపలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శ.

*...ఆలేరు మార్చి 10 ప్రభాతవార్త*

ఆలేరు మండలం శ్రమదనపల్లి గ్రామం లో ఇటీవల మారబోయిన నరసయ్య, మరియు సుంచు కిష్టమ్మ, మృతి చెందడంతో ఉమ్మడి నల్లగొండ మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మోగులగని మల్లేష్, మాజిసర్పంచ్ కోటగిరి ప్నాదరి, మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షులు సంచు మహేందర్ , మాజీ వైస్ ఎంపీపీ కొరికోప్పుల కిష్టయ్య, గుండ్లగుడెం మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి, గారు ఉప సర్పంచ్ జంపాల సత్యనారాయణ, మండల నాయకులు రచ్చ రామనరసయ్య కద్నకచి రాము, బైరి రఘునందన్,, దొంకిన మహేశ్వర్, ఉట్కూరి బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలకు క్వింటాల్ బియ్యం అందించిన స్వాతి చికెన్ సెంటర్ కే దారి

*రాజాపేట మార్చి 10ప్రభాతవార్త*

రాజపేట గ్రామ కొత్తకాలని లో మరణించిన షాపూరి యాదమ్మ కుటుంభానికి స్వాతీ చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సోమవారం 50 కిలోల బియ్యం అందజేయగా మిత్రులు గోలకొండ భిక్షపతి, నెమిలే రమేష్, ప్రశ్నాత్, పిండికూర మహేశ్, డప్పు రాజు, గొల్లేన ప్రవీణ్, చెరుకు కరుణాకర్, రంగళ్ళ శ్రీని వాస్, ప్రసాద్, ప్రవీణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రాజపేటలోని అంబేత్కర్ నగర్ కాలనిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దాడి సాయిలు కుటుంభానికి స్వాతీ చికెన్ సెంటర్ నెమీల కేదారి గౌడ్ గారు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మీత్రులు కూతురు లింగం, శ్రీరాముల ప్రశ్నాత్, కొత్త కనకయ్య, ఏర్రగోకుల లక్షమయ్య, చింతల కృష్ణ, ఏర్రగోకుల వినోద్, గుర్రం శ్రావణ్, కొత్త సదానందం, గౌటే రాజు, కూతురు యాదగిరి, ధార బాగాయ్య, గిరక పోషయ్య, నెమీల రమేష్, గొల్లైన ప్రశ్నాత్, చెరుకు కర్నకర్, నరసింగం సాయి, పిండికూర మహేష్,గొల్లేన ప్రవీణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## యువజన కమీషన్ ను ఏర్పాటు చేయాలి

*అడ్డగూడూరు, మార్చి 10 ప్రభాతవార్త:*

యువజన కమిషన్ ను ఏర్పాటుచేసి రాష్ట్ర బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్,పేరబోయిన మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం బెల్లి శ్రీకాంత్ అద్యక్షతన అఖిల భారత యువజన సమాఖ్య మండల స్థాయి విస్తృత సమావేశం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు తప్ప ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ నహీమ్ ,జిల్లా కోశాధికారి మొగుళ్ల శేఖర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, విజయ్,చేడె నగేష్, శ్రావణ్, కిశోర్, శివ కుమార్, గణేశ్, సంతోష్, మల్లేష్, రవి, మొగులయ్య, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పండిత సన్మానంతో ముగిసిన శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

*రాజాపేట, మార్చి 10 ప్రభాతవా*



ఆరు రోజులపాటు ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన రాజపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి పండిత సన్మానంతో ముగిసాయి. ఈనెల 4వ, తేదీ మంగళవారం నుండి ప్రారంభమై 4వ, తేదీ నుండి 9వ తేదీ వరకు ఆరు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 4వ, తేదీ ఉదయం సుప్రభాత సేవతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఆరాధన సేవా కాలము నివేదన తీర్థ ప్రసాద గోష్టి, గోపూజ శ్రీ విశ్వక్సేన స్వామి వారి సన్నిధిలో ఉత్సవ మూర్తులకు స్నపన కార్యక్రమం నివేదన మంగళ శాసనం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, సభా ప్రార్థన ఉత్సవ అనుజ్ఞ శ్రీ విశ్వక్సేన ఆరాధన, మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు మొదటిరోజు జరుగగా, రెండవ రోజు 5వ, తేదీ బుధవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై ఆరాధన సేవా కాలము నివేదన తీర్థ ప్రసాద గోష్టి విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనము సూర్యకాంత శిలాజాగ్ని ప్రజ్వలన యాగశాల ప్రవేశము శాంతిపాటము చతుష్టానార్చన అగ్ని ప్రతిష్ట వైనతేయ ఇష్టి నిత్య పూర్ణాహుతి ధ్వజారోహణము బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చతుస్థానార్చన మూలమంత్ర మూర్తి మంత్ర హోమాలు నిత్య పూర్ణాహుతి బేరిపూజ, ధ్వజా అవరోహణం నివేదన మంగళ శాసనము మహాదానశీర్వచనం రిత్విక్ సన్మానము తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు వేలాది మంది భక్తులు పాల్గొనగా అద్భుతంగా జరిగాయి. వైదిక కార్యక్రమాలు నిర్వహణ మంగళగిరి నవీన్ ఆచార్యులు గారిచే కొనసాగినట్లు ఆలయ సభ్యులు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆశీస్సులు పొందారు. అద్భుతంగా కార్యక్రమాలు జరిపిన ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు దంపతులను శ్రీ స్వామి వారి గజమాలతో సత్కరించి అర్చక బృందం వేద ఆశీర్వచనం చేశారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరినీ వేద ఆశీర్వచనం చేసి 12 రకాల ప్రసాదాలను అందజేశారు. వచ్చే ఏడది రెట్టింపు ఉత్సాహంతో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ సభ్యులు వివరించారు. పాల్గొన్న భక్తులందరికీ అర్చక స్వాములకు, ఆలయంలో సేవ అందించిన వారికి, మీడియాకు ఆలయ ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చేనేత కార్మికులు

**చండూరు,10మార్చి,ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి చేనేత కార్మికులకు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించి జివో విడుదల చేసిన సందర్భంగా చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు ,పద్మశాలీలకు తాను అన్నివిధాల అండగా ఉంటానని,స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు.పద్మశాలీయులకోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు పులిపాటి ప్రసన్న,గౌరవ సలహా దారుడు కోడి గిరిబాబు,కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్, ఉభయ



దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్,పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులుతిరందాసు ఆంజనేయులు,సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్,చైర్మన్ చెరుపల్లి కృష్ణ,కర్నాటి శ్రీను,యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్,సిపిఎస్ గౌరవ సలహాదారులు ఏలే శ్రీను,సంగెపు శ్రీను,రావిరాల రాజు,అశోక్,భిక్షం,మణికుమార్,రవి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల సమయపాలన ఏది

...పాఠశాల ముగింపునకు ముందే ఇంటిబాట




**మునుగోడు,10మార్చి,ప్రభాతవార్త:** మండలంలోని ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య చెప్పే ఉపాధ్యాయులు ఆడిందే ఆట,పాడిందే పాటగా మారింది.సమయపాలన పాటించకుండా వారి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న తీరుపై సమస్త ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల సమయం ముగింపుకు ముందే విధులను విడిచి ఇంటిబాట పట్టడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.సోమవారం మండలంలోని పలు గ్రామాల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ఉదయం పాఠశాల ప్రారంభానికి కూడా ఉపాధ్యాయులు సరిగ్గా రావడంలేదని విద్యార్థులు తెలియజేస్తున్నారు. సమయానికి రాకుండా గీతాలాపన చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు వాపోతున్నారు. బయట ప్రైవేట్ పాఠశాలకు పంపించే స్తోమతలేక ఉన్న ఊరిలోనే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నామని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వ విద్యపై నమ్మకంతో పాఠశాలకు పంపుతున్న విద్యార్థులకు సమయానుకూలంగా చదువు చెప్పక ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చేవిదంగా ఉపాద్యాయులు వ్యవహించడంపట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి.ఇకనైనా జిల్లా,మండల అధికారులు స్పందించి ఉపాద్యాయులు సమయానుకూలంగా పాఠశాలకు వచ్చేవిదంగా,వారి వృత్తికి న్యాయం చేసేవిదంగా చూడాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# నాలా అనుమతి ఇవ్వవద్దని తహసీల్దార్‌కు వినతి

**మునుగోడు,10మార్చి,ప్రభాతవార్త:** మండలంలోని చీకటిమామిడి గ్రామ సర్వే నెంబర్ 281,282,283లలో 1.20 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబం దించి నాలా పర్మిషన్ ఇవ్వవద్దని గ్రామస్తులు సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ ఇట్టి భూమికి ఓఆర్సి లేకుండానే పట్టా మార్పిడి జరిగిందని తెలిపారు.ఎలాంటి ఆధారాలు లేకుండా ఓఆర్సి తీసుకోకుండా రికార్డులో భూమి యజమానుల పేర్లు కొట్టివేసి వారి పేర్లు నమోదు చేసుకున్నారని ఆరోపించారు. అందులో నాలా అనుమతి తీసుకొని ఇళ్లు కట్టుకోవడానికి తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వెంటనే స్పందించిన తహసీల్దార్ సర్వే నెంబర్ 281,282,283లలో గల 1.20 ఎకరాల ప్రభుత్వ ఇనాం భూమిని పరిశీలించి, అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# టైక్వాండో క్రీడాకారులకు బెల్టుల ప్రధానోత్సవం



**చండూరు,10మార్చి,ప్రభాతవార్త:** టైక్వాండో జిల్లా అధ్యక్షులు నాగిళ్ల రమేష్ ,చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో గల సన్‌లైట్ అకాడమీలో కలర్ బెల్ట్స్ టెస్ట్‌లు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వన్‌టౌన్ ఎస్ఐ శంకర్ పాల్గొని అర్హత పొందిన విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు.

# రాబోయే రోజుల్లో మరిన్ని హెల్త్ క్యాంపులు

**నాంపల్లి,10మార్చి,ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో మరిన్ని హెల్త్ క్యాంపులు నిర్వహించి అన్నిరకాల ఆరోగ్య సేవలు అందజేస్తామని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర ఐ ఆసుపత్రివారిచే ఆదివారం నిర్వహించిన కంటి పరీక్షల్లో మిగిలి పోయిన సుమారు 100మందికి సోమవారం కంటిపరీక్షలు నిర్వ హించారు. అందులో 15 మందికి సర్జరీ అవసరం ఉందని,మిగిలినవారికి కళ్లజోడు త్వరలో అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్యాంపులో మండలంలో అన్ని గ్రామాల ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి



రవీందర్ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించి పార్టీ నాయకులకు ,గ్రామస్తులు,వాలంటీర్లు,కార్యకర్తలు,పోలీస్ సిబ్బందికి మండల కాంగ్రెస్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# రమణీయం.. భూసమేత తిరుమలనాథ స్వామి రథోత్సవం

**చిట్యాల రూరల్, మార్చ్ 10, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రథోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో రథం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉత్సవమూర్తులను ప్రతిష్టించి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య రథాన్ని దేవాలయం వైపుకు భక్తులు లాగారు. రథోత్సవం జరుగుతున్న సమయంలో తిరుమలనాథస్వామి గోవిందా.. గోవిందా నామస్మరణతో పరిసరాలన్నీ మార్మోగాయి. రథానికి భక్తులు ఎదురేగి స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఓర్సు రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ మర్రి జలెందర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ నాయకులు ముద్దసాని రమణారెడ్డి, నూతి వెంకటేశం, నీలకంఠం లింగస్వామి, ఎదుళ్ల అజిత్ రెడ్డి, ఎర్పుల దామోదర్, నీలకంఠం నరేష్, చింతకింది అజయ్, కాటం గణేష్, నీలకంఠం రాజు, కుర్రు రాజు, విగ్నేష్, గణేష్, గ్రామస్తులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# నందికొండ 9వ వార్డులో సీసీ రోడ్లు

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త మార్చి ,10:** నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పరిధిలో 9వ వార్డులో బీసీ కాలనీలో సీసీ రోడ్లు వేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వ హాయంలో నందికొండ మున్సిపాలిటీ పరిధిలో కొన్నిచోట్ల సిసి రోడ్లు వేసిన పూర్తిస్థాయిలో సిసి రోడ్లను వేయకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురైనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కృషితో ఎస్ టి ఎస్ సి సబ్ ప్లాన్ నిధులతో తమ నివాసాల వద్ద సిసి రోడ్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ ప్లాన్ నిధులలో 26 లక్షల రూపాయల వ్యయంతో 500 మీటర్ల మేర సిసి రోడ్లు వేయనున్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో వేముల శ్రీకాంత్, బత్తుల నాగరాజు, తమ్మిశెట్టి విజయకాంత్, ముష్టిపల్లి పున్నమ్మ ,మసీదు రాము, బత్తుల కృష్ణ ,తమ్మిశెట్టి మోహన్, బండారు శ్రీనివాస్ ,వేముల నాగఫణింద్ర ,నాగేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ

**చిట్యాల రూరల్, మార్చ్ 10, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే హెచ్ఎం, ఉన్నతాధికారులుగా వ్యవ హరించారు. పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షి ంచారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు తమ తమ సబ్జెక్టులు చక్కగా బోధించి మైమరిపించారు. హెచ్ఎంగా అంతటి పల్లవి, జిల్లా కలెక్టర్ గా కొండపల్లి సైదులు, జిల్లా విద్యాధికారిగా బూరుగు మణిరాజ్, మండల విద్యాధికారిగా మహమ్మద్ ముబషీర్, ఎంపీడీవోగా కొండపల్లి శైలజ తోపాటు పలువురు ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను అద్భుతంగా పోషించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెరుకు పాండు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ గంగాపురం రజిత, ఉపాధ్యాయులు గ్యార సైదులు, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



# నకిరేకల్ మెయిన్ సెంటర్ లో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు

*నకిరేకల్.ప్రభాతవార్త .మార్చి10*

బహుజన మహాసభ ఆధ్వర్యంలో శ్రీ సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి నకిరేకల్ మెయిన్స్ సెంటర్లో నిర్వహించడం జరిగింది సావిత్రిబాయి పూలే స్త్రీలు విద్య నేర్చుకోవడం నేరం అనే ఆ రోజులలో తాను చదువు నేర్చుకుని స్త్రీల కొరకు అనేక పాఠశాలల స్థాపించి విద్య నేర్పించిన ప్రపంచంలోనే మొదటి తొలి ఉపాధ్యాయురాలు కవయిత్రి రచయిత బడుగు బలహీన వర్గాల స్త్రీల కోసం విద్యా వైద్యం ఉద్యోగం అనేక సంస్కరణల ద్వారా సేవలందించిన మహాతల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళా బిల్లును రేపు జరగబోయే పార్లమెంటు సమావేశాలలో మహిళలకు 50!! కుల దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి బిల్లు ఆమోదించాలని స్థానిక సంస్థల ఎన్నికలలోపే బీసీ రిజర్వేషన్లు కేటాయించి ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలని దేశవ్యాప్తంగా జన కులదరణ చేపట్టాలని కుల దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ ఆర్థిక చట్ట సభలలో రిజర్వేషన్లు పొందుపరచాలని ఈ కార్యక్రమం బహుజన మహాసభ జిల్లా అధ్యక్షులు చెట్టుపల్లి కాశీరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నవారు బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు బోల్లి కొండ లింగయ్య తెలంగాణ రైతాంగ వేదిక రాష్ట్ర కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు



గజ్జి రవి మూసి మాజీ చైర్మన్ సాదూల నరసయ్య అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుగుడు రవి యాదవ్ యాదవ సంఘం నాయకులు పుణ్యమూర్తి లింగయ్య యాదవ్ శ్వేత కళాకారుని గూడూరు సంధ్యారాణి ఎంఆర్పిఎస్ నాయకులు చెరుకు వెంకటాద్రి నాయిని బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మేడిపల్లి సైదులు ఒంటెపాక తిరుపతయ్య తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాతకుల శేఖర్ యాతాకుల సైదులు యాతాకుల గడ్డం సోమయ్య ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట

*చందుపట్ల. ప్రభాతవార్త మార్చి. 10*



సిపిఐ(ఎం ) చేపట్టిన స్థానిక సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు నకిరేకల్ మండలంలో చందుపట్ల గ్రామంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గ్రామములో 2006 సంవత్సరంలో సిపిఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే నోముల నరసింహయ్య హాయంలో సర్వే నెంబరు 570 గల భూమిలో అప్పట్లో బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరు పేదలైన 70 మందికి ఒక్కొక్కరికి 300 సెంట్లు చొప్పునఇండ్ల ప్లాట్లు పంపిణీ చేయడం జరిగినది అట్టి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ కూడా ఇవ్వడం జరిగినది అందులో కొద్ది మంది ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత మరి కొంతమంది ఇళ్ల నిర్మాణం చేపట్టడం కోసం తమకి ఇచ్చిన ప్లాట్లల్లో నిర్మాణాలు చేపడుచుండగా గ్రామపంచాయతీ అధికారులు వారిని అడ్డగించడం జరుగుతున్నది ఇట్టి ప్లాట్లు కంప చెట్లు మనిషి ఉన్నవి అట్టి ప్లాట్లను ఆనాడు ఇచ్చిన వారికే చెందే విధంగా ప్రభుత్వ అధికారులు పట్టాల పంపిణీ జారీ చేయాలి మరియు గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది మరియు త్రాగునీరు మిషన్ భగీరథ నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలి ఈ కార్య క్రమంలో టౌన్ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు జిల్లా ఉపేందర్ శాఖా కార్యదర్శి షాబాద్ బిక్షం రెడ్డి మర్రి వెంకటయ్య జిల్లా రాములు గంట అంజయ్య జిల్లా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే... గురువులు, అధికారులైన వేళ

*చిట్యాల రూరల్, మార్చ్ 10, ప్రభాతవార్త :*

విద్యార్థులే.. గురువులు, అధికారులుగా మారి తోటి వారికి బోధన జరిపే స్వయంపాలన దినోత్సవంను చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా జరుపు కున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిషె అంజయ్య ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ఒక్కరోజు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వేషధారణలు వేసుకొని తమ పాత్రలకు అనుగుణంగా తమ విధులను అద్భుతంగా నిర్వర్తించి అలరించారు. ఉపాధ్యా యులైన విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించి తమలోని ప్రతిభను కనబర్చారు. ప్రధానోపాధ్యాయులుగా వి. వైష్ణవి, జిల్లా విద్యాధికారిగా వి. హర్షవర్ధన్, మండల విద్యాధికారిగా వై. యశ్వంత్, ఎంఎ డీవోగా ఏ. రిషివర్ధన్ విధులు నిర్వహించి పాఠశాల, తరగతులను పరిశీలించి



పర్యవేక్షి ంచారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు వి. కృష్ణ, బొడిగె నమఃశివాయ, విద్యా వాలంటీర్లు వై. సరిత, జి. అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో న్యాయమే గెలిచింది

### -నల్గొండ జిల్లా కోర్టు తీర్పునుస్వాగతిస్తున్నాం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10** 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్‌ను హత్యగావించాడు. పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతిస్తుందని, ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా మాట్లాడుతు 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన




తీర్పును కెవిపిఎస్ సంపూర్ణంగా స్వాగతి స్తుందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబా నికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయని గుర్తు చేశారు. నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు. కుల దురహంకారులను పౌర సమాజం, ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. నాడు మారుతిరావుకు మద్దతుగా అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరిని ఖండించా లన్నారు. జిల్లాలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని కోరారు. ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు. ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు, పోలీసులకు మీడియాకు, కేవీపీఎస్ తో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.




# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన..ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్. ప్రభాతవార్త మార్చి 10*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ 07వ వార్డుకి చెందిన సూరారపు అంజయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. ఏడవ వార్డుకి చెందిన వేముల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి 20 వ వార్డుకి చెందిన బొప్పని లింగయ్య, ఆకుల మల్లయ్య లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ మాజీ వార్డు నెంబర్ గంగాధర్ పద్మ తదితరులు పాల్గొన్నారు

# కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

*చిట్యాల, మార్చి 10, ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని పదో వార్డులో గత రెండు మూడు రోజుల నుండి ఇండ్లలోకి త్రాగు నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణ మే తాగునీటి సరఫరా కోసం చర్యలు తీసుకొని నీళ్ల ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు వెనుకాల ఉన్న కాలనీలో ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చి నేటి వరకు ఆ కాలనీలో మురికి కాలువలు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల డ్రైనేజీ వాటర్ మొత్తం ఆ కాలనీలో మధ్యలో నిలిచి ఈగలు, దోమలు, పందులు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున వెంటనే మురికికాలువల నిర్మాణం చేపట్టాలని, పెద్ద మోరి పై కప్పులు వేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్, బిజెపి చిట్యాల పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కన్నెబోయిన మహలింగం యాదవ్, జయారపు రామకృష్ణ , పల్లె వెంకన్న గౌడ్, పాపని వాసుదేవ్, మందడి మధుసూదన్ రెడ్డి, మందడి కృష్ణవేణి , మందడి అరుణ, పోనుగోటి పద్మ, ఏనుగు జ్యోతి సిలువేరు లక్ష్మి ,వాసవి, మమత తదితరులు ఉన్నారు.

# మంచి ఆహారాన్ని అందించాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 9*

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే జాతీయ రహదారి 65 పై వెళ్ళే ప్రయాణీకులకు చక్కని ఆహారాన్ని అందించి అందరి మన్నలను పొందుతూ వ్యాపారపరంగా ఎదగాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ స్టార్‌హోటల్‌ను ఆయన ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా నిలబడాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**.నల్గొండ. ప్రభాతవార్త . మార్చి 10** సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులకుఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అయితే విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు ఇది మంచి సౌకర్యమని అన్నారు. అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజం లో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు. ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాల లోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్ లను అందజేశారు .ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బి సి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు,అడవిదేవులపల్లి , షేర్ బౌలి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి ్మ వృద్ధాశ్రమాల ఆధునీకరణ, మిర్యాలగూడ, ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీ డి శారద ,ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వార్త కథనానికి స్పందన

## జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మండలంలోని కుంటలను పరిశీలించిన అధికారులు



**మునుగోడు,10మార్చి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెరువులు, కుంటలతోపాటు చీకటిమామిడి గ్రామ బచ్చన్నకుంటను నీటిపారుదలశాఖ అధికారులు సోమవారం పరిశీలించారు." కుంటలు,చెరువులు కబ్జా నుండి కాపాడేవారేరి " అనే ప్రత్యేక కథనంపై జిల్లా కలెక్టర్ స్పందించారు. నీటిపారుదలశాఖ, రెవెన్యూ అధికారులను ఈ విషయంపై ఆరా తీశారు. మాయమైపోతున్న చెరువులు ప్రభుత్వ గుర్తింపు పొందిన కుంటలు మాయం అవుతున్నా పట్టించుకోని అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్లుగా కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే.దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు నీటిపారుదలశాఖ ఈఈ మనోహర్,డిఈ ప్రేమ్‌కుమార్, ఏఈఈలు సంపత్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి,గోపిలు బచ్చన్నకుంటతో పాటు ఇతర కుంటలను పరిశీలించారు.స్థానికులనుండి వివరాలు సేకరించారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు.అట్టి నివేది కను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# అడ్డదారి అక్రమ రిజిస్ట్రేషన్‌లకు మర్రిగూడ ధరణి మాయాజాలం

**...చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి**



**మర్రిగూడ,10మార్చి,ప్రభాతవార్త:** మర్రిగూడ రెవెన్యూ కార్యాలయంలో అడ్డదారిన అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేయడంలో లంచావతారం ఎత్తిన సంబందిత అధికారులు,ఆపరేటర్‌పై చర్యలు తీసుకోవాలని వట్టిపల్లి గ్రామానికి చెందిన నీల మహేష్ సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.వివరాల్లోకి వెళితే...వట్టిపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 160లో 2 ఎకరాల 1గుంటను కొనుగోలు చేసి అడ్వాన్స్‌గా 5లక్షల రూపాయలు కూడా భూమిని అమ్మిన సిరికొండ మల్లమ్మ పెద్దల సమక్షంలో ఒరిజినల్ పాస్‌పుస్తకం,గ్రామస్తులు రాసిన దస్తావేజు ,గత 30 సంవత్సరాల క్రితం ఉన్న లింక్ డాక్యుమెంట్ అన్నింటిని మహేష్‌కు అప్పగించింది. మార్కెట్‌లో పరిణామాల దృష్ట్యా అధిక రేటు వస్తుందని ఆశతో ఇతరులకు అమ్మారు. అయితే మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడానికి అధికారులకు పెద్ద మొత్తంలో లంచం ఇచ్చి ఒరిజినల్ డ్యాక్యుమెంట్‌లు అనగా రైతు పాస్‌పుస్తకం లేకుండా రిజిస్ట్రేషన్ చేయించారు.ఈ తతంగమంతా మొత్తం వారం రోజుల్లోపే ముగిసింది.ఈ విషయం తెలుసుకున్న నీల మహేష్ అప్రమత్తుడై గ్రామస్తులు, పెద్దలతో కలిసి తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.ఒరిజినల్ పాస్‌బుక్కు లేకుండా ,పైగా అక్రమ రిజిస్ట్రేషన్‌లను లంచావతారమెత్తిన సంబందిత ధరణి ఆపరేటర్, అధికారులపై చర్యలు చేపట్టాలని బాధితులు వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10** నార్కెట్‌పల్లి మండలంలోని తొండలవాయి,నార్కట్ పల్లి పట్టణంలో గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు,ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ(ఎం)పార్టీ చేపట్టిన ప్రజా పోరు బాటలో భాగంగా ఆయా గ్రామాలలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పంచిన ఇళ్ల స్థలాలలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఇండ్లు లేక,ఇండ్ల స్థలాలు లేక పేదలు గుడిసెలలో,కిరాయి ఇళ్లలో,ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని,అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,పింఛన్లు మంజూరు చేయాలని అన్నారు. నార్కట్ పల్లి టౌన్ లో రోడ్డు అసంపూర్తిగా ఉండటం వల్ల వ్యాపారులు,చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల కోసం ఓట్ల కోసం ప్రజలను మోసం చేసి నేడు పట్టించుకోవడంలేదని వెంటనే పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులందరికీ ప్లాట్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇదే సమస్య అనేక గ్రామాలలో ఈ విధంగానే గతంలో జరిగిందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి,బొల్లెదు సైదులు, రెడ్డిపల్లి రఘు, దండు నాగరాజు,లెనిన్ గ్రామస్తులు పాల్గొన్నారు






# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

**జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .మార్చి 10** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**...ఎస్ఐ యాదయ్య**

*చింతపల్లి,10మార్చి,ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంతాల యువతి యువకులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్ఐ యాదయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రం లోని అలూకా జైహింద్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చింతపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ డివిజన్ స్థాయి టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ యాదయ్య మాట్లాడుతూ గ్రామీణప్రాంత యువత క్రీడల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు. గ్రామీణప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసే ఇలాంటి టోర్నమెంటులు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు.దేవరకొండ డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంటులో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలనుండి క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అలీ,ప్రధాన కార్యదర్శి రాధా కిషన్ ,కోశాధికారి ప్రసాద్,కమిటీ సభ్యులు రేణుక,సతీష్, పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రజావాణి కి 73 దరఖాస్తులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యమిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందజేశారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ పి రాంబాబుకు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ తెలిపారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ట్రాన్స్పోర్ట్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన వడదెబ్బకు ప్రజల గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల పెరిగే అవకాశం ఉన్నందున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరం అయితేనే తప్ప బయటకు రాకూడదని ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బయటకు వెళ్లకూడదని కలెక్టర్ సూచించారు గర్భిణీ స్త్రీలు చిన్న పిల్లలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో కూలీలకు షేడ్ నేట్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా సిద్ధంగా ఉంచాలని తెలిపారు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని



అన్ని పాఠశాలలో హాస్టల్స్ లో( ఫ్యాన్) గాలి పంకా లు వాడుకోనేలా సిద్ధం చేయాలన్నారు మహిళా ఉద్యోగులు క్యాప్స్ మరియు గొడుగులు తప్పక వాడాలన్నారు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీటి ఎద్దడి రాకుండా ఎల్లప్పుడూ పరిశీలిస్తూ చిన్నచిన్న మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆరోగ్యం పై వేడి ప్రమాదం వేడి సంబంధిత అనారోగ్యాలు గోడ పత్రికలను పాంప్లెట్లను ఆవిష్కరించారు అనంతరం తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా శాఖ సభ్యులు తల్లిదండ్రుల వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 నియమావళి2011 తెలిపే గోడపత్రికలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వివి అప్పారావు, డీఎఫ్ సతీష్ కుమార్, సి పి ఓ ఎల్ కిషన్, డిఎంహెచ్వో కోటాచలం, డిఈఓ అశోక్ ,డి టి డి ఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ అధికారి జగదీశ్ రెడ్డి, పి డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి సి ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, మెప్మా పీడీ రేణుక జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసరా ఏది

## నీటి మూటలు గానే హామీ

## ఆశావాహులకు తప్పని ఎదురుచూపుల

*ఃభువనగిరి ,మార్చి 10 ప్రభాతవార్త*

: ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్న ఆసరా పింఛన్లు మంజూరి ఫైలు అటుకెక్కినట్లు అయింది.. పెంచుతామన్న ఆసరా డబ్బులు పెంచకపోవడం కాకుండా నయా పెన్షన్ మంజూరి గత మూడేళ్లుగా మంజూరు లేకుండా పోవడంతో అనేకమంది లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో కొండంత ఆశతో పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకుంటున్నారే తప్ప వారి ఆశలు మాత్రం తీరడం లేదు .నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల నడుస్తున్న ఏ ఒక్క లబ్ధిదారునికి నూతన పెన్షన్ మంజూరు చేసినదాఖలాలు గ్రామాల్లో కనిపించడం లేదు. ఎన్నికల్లో హామీ మేరకు ఆసరా పింఛన్ రూ.4 వేలు, వికలాంగులకు రూ.6వేలు ఎప్పుడు ఇస్తారోనని లబ్ధిదారులు ఆశగాఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చి 25 నెల లు గడుస్తున్నా ఇంకా ఆసరా (చేయూత) కింద రూ.4 వేలుఇవ్వడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారంలోకివచ్చిన వెంటనే వివిధ వర్గాలకు ఇస్తున్న పింఛన్ మొత్తానిరూ.2,016 నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోహామీ ఇచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఎన్నికల హామీని అమలుచేయకపోవడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనికితోడు అర్హులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకుఅవకాశం లేకుండా ప్రభుత్వం వెబ్ సైట్ నునిలిపివేసింది. ఆసరాపింఛన్ అర్హత వయసు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 65 నుంచి 57ఏళ్లకు తగ్గించి, 2021 ఆగస్టులో దరఖాస్తులు స్వీకరించారు. ఈమేరకు గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లోదరఖాస్తులు అందించారు. పింఛన్లు మంజూరు చేయాలనివృద్ధులు, దివ్యాంగులు తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాచుట్టూ తిరుగుతున్నారు. కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలోనూఫిర్యాదులు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలగ్రామసభల్లోనూ పలువురు దరఖాస్తు చేసుకున్నారు. అయినా ఏ ఒక్క లబ్ధిదారునికి కొత్త పెన్షన్ మంజూరు నోచుకోవడం లేదు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,00,145 మంది ఆసరా లబ్ధిదారులు ఉన్నారు.ఇందులో వృద్ధులు 37,196, వితంతువులు 37070,దివ్యాంగులు 12,940, ఒంటరి మహిళలు 2,507,ఫైలేరియా బాధితులు 516, డయాలసిస్వ్యాధిగ్రస్తులు 103, గీత కార్మికులు 5770, చేనేత కార్మికులు 3125,బీడీ కార్మికులు 918 మంది చొప్పున ఉన్నారు. జిల్లాలో వేలల్లో కొత్తగా ఆసరా పింఛన్లకు అర్హులుఉన్నారు. కాగా ఆసరా పింఛన్పథకంలో భాగంగా ప్రతినెలా దివ్యాంగులకు రూ.4,016ఇస్తుండగా.. వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలు, చేనేత, బీడీకార్మికులు, బోధకాలు, ఎయిడ్స్, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకురూ.2,016 చొప్పున అందిస్తున్నారు.

# యువత క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

## -అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*

యువత క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలోనెల రోజుల నుండి జరుగుతున్న నల్లగొండ జిల్లా స్థాయి టీ-20 లీగ్‌కమ్ నాకౌట్ పోటీలు నేటితోముగిశాయి. అనంతరం తెలంగాణ గోల్డ్‌కప్‌లో గెలుపొందిన జట్లకు కంచర్ల సంజీవరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ప్రభాత్‌శర్మలతో కలిసిబఎుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు కావలి వెంకన్న, రాజు, నిర్వాహకులు నరేందర్, శ్రీకాంత్,నాయుడు, ఫ్రైజ్, శివకుమార్, శ్రవణ్, మణికంఠ, దీరజ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీ, నిబద్ధత వైద్యులకు అత్యంత అవసరం

*బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త:*



వైద్య వృత్తిలో నిజాయితీ, నిబద్ధత చాలా ముఖ్యమని, ముఖ్యంగా ఈ వైద్యశాలలో చదువుతున్న వైద్య విద్యార్థులు దీన్ని దృష్టిలో వుంచుకోవాలని ఏఐజి ఆస్పత్రుల ఫౌండర్ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఐదవ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా దేశాలలో వైద్య కళాశాలలకన్నా హైదరాబాద్ బీబీనగర్ లోని అఖిల బారతీయ వైద్య విజ్ఞాన సంస్థ ( ఎయిమ్స్) అన్ని సౌకర్యాలు కలిగి ఉందని అన్నారు. వైద్య విద్యార్థులకు ఉండాల్సిన పది ముఖ్యమయిన గుణాలను వివరించారుకార్యక్రమంలో అతిథులను ఆహ్వానిస్తూ ఎయిమ్స్ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్ అతిథులను పరిచయం చేశారు. తర్వాత ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ ఇంతవరకు ఎయిమ్స్ లో తాము, తమ విద్యార్థులు ఏ విషయంలోనూ ఓడిపోలేదని అన్నారు. 1400 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, దీంతో భవనాలతో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. ఎయిమ్స్ పురోగతిని, నూతన భవనాల నిర్మాణాన్ని వివరించారు.. ఇప్పటిదాకా దాదాపు 11 లక్షల అవుట్ పేషెంట్స్ కు చికిత్స అందించినట్టు అన్నారు. ముఖ్యంగా పిల్లల వైద్యంలో ఎయిమ్స్ ద్వారా అందిస్తున్న సేవలను, ఎయిమ్స్ సమకూర్చుకున్న వివిధ వైద్య పరికరాల పనితీరును తెలియపరిచారు. ఎయిమ్స్ లో ఇప్పటివరకు 80!! నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ అనేది ఒక చికిత్స లేదా సర్జరీ కాదని అన్నారు. అన్నిరంగాల వైద్యులు కూడా సమష్టిగా కృషి చేసి అన్ని వర్గాల ప్రజలకు వైద్యసేవలు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా నిరక్ష్యాన్లికి గురైన, మురికివాడల్లో ఉన్న పేదలకు సరైన వైద్య సేవలు అందాలని ఆయన ఆకాంక్షి ంచారు. పరిపాలనా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ వర్గీస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. అయిదో వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం ఇన్ ఛార్జి ప్రొఫెసర్ డాక్టర్ సి.మృదుల ఆధ్వర్యంలో మెడికోలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా , యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యూనిసెఫ్) క్షేత్ర కార్యాలయ ముఖ్య అధికారి డాక్టర్ జెలాలమ్ బి టెఫాసె, ఎయిమ్స్ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్ , అభిషేక్ అరోరా, సంగీత సంపత్ , నితిన్ అశోక్ జాన్ , బిపిన్ వర్గీస్, మృదుల, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం, మొక్కలు, నర్సరీల పట్ల శ్రద్ధ చూపాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు మార్చి 10 ప్రభాతవార్త*

మండలంలోని రేవూరు గ్రామంలో సోమవారం నర్సరీలను, ఇటీవల నాటిన హరితహారం మొక్కలను, పల్లె ప్రకృతివనంలను, మంచినీటి పథకాలను ఎంపిడివో ఖా జా అజ్గ ర్అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇటీవల నాటిన హరితహారం మొక్కలకు, నర్సరీలకు శ్రద్ధ గా నీరు పోయాలని, శ్రద్ధగా పెంచాలని, ప్రజలకు త్రాగునీరు కొరత లేకుండా చూడాలని, పల్లె ప్రకృతివనాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను వారం రోజులకొకసారి శుభ్రపరచాలని, పురవీధుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య ం, వీధిలైట్ల పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచా యితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా,శంకర్ నాయక్ ను ఎంపిక చేసిన పెద్దలకు కృతజ్ఞతలు

*.మాడుగులపల్లి, మార్చి 10(ప్రభాత వా*



ప్పార్టీని నమ్ముకొని పనిచేసే వారికి పదవులు వరిస్తాయి అనడానికి నిదర్శనమే, మన గిరిజన ముద్దుబిడ్డ కేతావత్ శంకర్ నాయక్ ను ఎమ్మెల్యే కోటా లో, ఎమ్మెల్సీ గా ప్రకటించడం సంతోషకరమని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ తెలిపారు. శంకర్ నాయక్ 199697 సంవత్సరం లో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, 1998 దామరచర్ల మండల అధ్యక్షులు గా, 2001, జెడ్ పి టీ సి గా, 2006 లో మండల ఎమ్ పి పి గా, 201114లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, 2018 లో మిర్యాలగూడ టౌన్ ప్రెసిడెంట్ గా, ప్రస్తుతం నల్గొండ జిల్లా అధ్యక్షునిగా పార్టీ కోసం నిత్యం ప్రజలతో మమేకం అయిన నాయకుడు కేతావత్ శంకర్ నాయక్ అని, ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ గా ప్రకటించడం తో, మాడుగులపల్లి మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్,బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ !! వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు ఆలుగుపల్లి దయాకర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతినెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లిస్తామన్న ప్రభుత్వ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. వేతనాల చెల్లింపు పై కోశాగారాలలో ఉన్న ఫ్రీజింగ్ ను ఎత్తివేసి, రాష్ట్ర బడ్జెట్లో తమ వేతనాల కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ మార్చి 10 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు రెండు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉండటం వల్ల రెండు నెలల అనంతరం ప్రజావాణి నిర్వహించడం తో తక్కువగా ఫిర్యాదులు అందాయని, వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ మిర్యాలగూడ, దామరచర్ల ప్రాజెక్టుల అధికారులు ఆర్. మమత, ఎన్. చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఆర్డబ్లుఎస్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు వెంకటేశ్వరరావు, ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, మోతిలాల్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి. నవీన్, ఎంఇఓ ఎల్. బాలునాయక్, ఎఇఓ షఫీ, మునిసిపల్ ఎస్ఎ శంకర్ లు పాల్గొన్నారు.

# మల్టీ లెవెల్ మార్కెటింగ్ నిర్వాహకుడు అరెస్ట్

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*



కమిషన్ ఆశ చూపించి... మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరిట ఐడీలను క్రియేట్ చేయించి నాసిరకం వస్తువులను అధిక రేట్లకు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ నిర్వాహకుడిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. స్థానిక వన్ టౌన్ పీఎస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను డీఎస్పీ రాజశేఖర రాజు వెల్లడించారు. హనుమకొండ మండల కేంద్రానికి చెందిన మేకపోతుల వెంకటేష్ గౌడ్ .... ఇథిరియల్ ఎంపైర్ లిమిటెడ్ మల్టీ లెవల్ మార్కెటింగ్ కంపెనీ ని నాలుగు నెలల క్రితం ...ఏర్పాటు చేసిండు. ఈ క్రమంలో రూ. 1500 లకు సింగిల్ కార్ట్, 2500 డబుల్ కార్ట్ ను మెటీరియల్ ను కొనుగోలు చేసి రూ. 9,945, రూ. 16,500 ల లెక్కన విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఈ వస్తువులను కొనుగోలు చేసిన వ్యక్తులు... మరో ఇద్దరిని జాయిన్ చేయాలని మల్టీ లెవెల్ మార్కెట్ ను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ ఐడీలు చేసిన ఏజెంట్లకు రూ. 1250, 2400 కమిషన్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. వాషింగ్ మిషన్లు, స్మార్ట్ టీవీలు అదనపు రేట్లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. 9 మందిని జాయిన్ చేస్తే స్కూటీ, 14 మందిని జాయిన్ చేస్తే రూ. 75 వేలు చెల్లిస్తామని నల్గొండ, సూర్యాపేట, వరంగల్ జిల్లాకు చెందిన సుమారు 600 మంది నుంచి రూ. 16,500 లెక్కన రూ. 99 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ లో ... ఐడి వేసిన బొంగరాల సంజీవ్ ... తమకు అధిక ధరలకు నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తున్నట్లు తెలిసి ఈనెల 4న వన్ టౌన్ పీఎస్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా మల్టీ లెవెల్ మార్కెటింగ్ కోసం వెలుగు చూసిందన్నారు. విశ్వసనీయ సమాచారం సదరు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్టు చెప్పారు. నిందితుడు నుంచి 11 టీవీలు, 7 వాషింగ్ మిషన్లు, 8 ఎలక్ట్రికల్ స్కూటీలు, ఐఫోన్ సహా కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చేదించిన సీఐ నాగార్జున, ఎస్ ఐ లు సైదిరెడ్డి, శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరబాబు అభినందించారు.

# ఘనంగా సావిత్రబాయి పూలే వర్ధంతి

*నేరేడుచర్ల, మార్చి 10: ప్రభాతవార్త*

అణగారిన వర్గాల వారికి విద్యను అందించడం కోసం తన జీవితాన్ని సైతం అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సోమవారం నేరేడుచర్లలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువులకై నిరంతరం పాటుపడిన మహిళ, చైతన్య మూర్తి సావిత్రబాయి పూలే అన్నారు. సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిందన్నారు. అట్టడుగు వర్గాల వారిలో విజ్ఞానాన్ని నింపడం కోసం సర్వసం త్యాగం చేసిన మహోన్నత మూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు చిలకరాజు శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, నాయకులు కొమ్రరాజు వెంకట్, భరత్, ధనమూర్తి, వెంకట్, వివేక్, సుందరయ్య, ఉదయ్ పాల్గొన్నారు

# విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు

*హాలియా, ప్రభాతవార్త ,*

మార్చి 10: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని డాక్టర్ నామాల మల్లిక శేఖర్ అన్నారు. సోమవారం అనుముల మండలం హజారిగూడెం(రత్న తిరుపతి) ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ సహకారం మునుముందు కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్య శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు చేస్తున్న సహకారం అభినందనీయని అన్నారు. గ్రామస్తుల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా విద్యార్థుల్లో దాగివున్న సామర్థ్యాలను వెలికితీసి వారి బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. షేక్ జబీన్ జలీల్ పాషా, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, నామాల విశ్వనాథం, పెరుమల్ల సుబ్బయ్య, కమలమ్మ, పెద్దులమ్మ తదితరులు పాల్గొన్నారు.




# శోభనాద్రిగూడెం గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

*చింతలపాలెం ( ప్రభాత వార్త) మార్చి 10:*



మండలంలోని శోభనాద్రిగూడెం గ్రామంలో మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సోమవారంసిసి రోడ్డు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మారు మూల గ్రామాలు సైతం అభివృదీ చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే సాధ్యమవుతుంది అని తెలిపారు..కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, నాయకులు రామారావు, మేడిశెట్టి నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, అమర వెంకటేశ్వర్లు, తోట అంజయ్య, శంకరాచారి, ప్రభాకర్ రెడ్డి, బండి నాగేశ్వరరావు, షేక్ మహబూబ్ జానీ, సూరంశెట్టి హనుమంతరావు, కన్నా హనుమంతరావు, దేశినేని అప్పారావు, పి.శ్రీను గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

*గరిడేపల్లి,మార్చి10, ప్రభాతవా*



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని వెలిదండ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మా శెట్టి నరసింహారావు,యూత్ నాయకులు చనగాని వెంకన్న గౌడ్ అన్నారు.మండలంలోని వెలిదండ గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వెలిదండ కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్ష సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న జరిగే పరీక్షలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని విద్య ద్వారానే తమ కలలను సహకారం చేసుకోవచ్చునని తెలిపారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో చదువుకొని భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో చనగాని జగన్,ములకలపల్లి నాగరాజు,బెల్లంకొండ రఘు,కందుల వినోద్,చనగాని సతీష్,ఆదూరి కార్తీక్,దూదిపాల గోపి,గుండు గోపి,మామిడి రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 10, ప్రభాత వార్త*

హుజూర్ నగర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం నాయ కులు ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ స్త్రీల విద్యాభి వృద్ధికి, హక్కుల కోసం కృషి చేసిన ఆదర్శ భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళ ఉపాధ్యాయిని సావిత్రి భాయి ఫూలే అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగిందని ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ గౌరవ సలహాదారు కొలపాటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి. కర్నె కృష్ణ మామిడి సోమ య్య. బాలు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

# పంటల పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయం అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## విద్యుత్ సరఫరా డోకా లేదువీడియో కాన్ఫరెన్స్ లోమంత్రులు ఉత్తమ్,తుమ్మల,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*





చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువ ఔతున్నాయని ఈ విషయంలో నీటిపారుదల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు సోదాహరణంగా వివరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ సి.యం.డి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,వ్యవసాయ శాఖాధికారులు ,విద్యుత్ శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని ఆయన సూచించారుయాసంగి పంటకు సాగు నీరు చివరికంటూ అందించేందుకు నీటిపారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంతారాలు లేవని ఆయన ప్రకటించారు.కాలువల నీటి సరఫరా అంశంలో ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖాధికారుల సహా కారాన్ని తీసుకోవాలన్నారు.వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిజ నిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరమన్నారు.బోర్లు ఎండి పోవడమో,మోటార్లు కాలి పోవడం వంటి పరిణామాలతో పంట నష్టం జరుగుతుందంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు రంగంలోకి దిగాయన్నారు.ఈవిషయంలో అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్నిఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామన్నారు.అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయక సాగర్ కు 1.5 టి.యం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్ ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10*



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు నకిరేకల్ మాజి శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.అమ్మవారి కృపతో నియోజకవర్గప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.వారికి ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు శాలువాలతో సన్మానించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10*

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా నార్కెట్పల్లి గ్రామంలోని శివ సాయి టవర్స్ నందు అపార్ట్మెంట్ మేనేజ్మెంట్ సభ్యులైన కే.రఘురాం మూర్తి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అపార్ట్మెంట్ సభ్యులైన సుభాషిని,అపర్ణ, జ్యోతి, జ్ఞాన ప్రశాంతి, సుజాతా, రాజ్యలఓక్ష్మి,వసుంధర,రాధిక లకు సన్మానం చేసి వారిచే కేక్ కటింగ్ చేయించి వారి యొక్క అనుభవాలను పంచుకోటానికి వేదిక కల్పించారు.ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలందరూ తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు.



## ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే కు నివాళులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10*

భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసేవకురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అనగారిన వర్గాలలో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు పునారంకితం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరి అనిల్, గిరి, వేణు, పవన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## పదవీకాలం పొడిగింపు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లీ .యల్లారెడ్డిగూడ నందు సోమవారం రోజున కార్యవర్గ సమావేశం నిర్వహించి పాలకవర్గ సభ్యులకు పదవి కాలన్ని 6 నెలలు పొడిగించడం జరిగినది.కార్యక్రమంలో సంఘ చైర్మన్ రేగట్టె నారాయణ రెడ్డి,వైస్ చైర్మన్ సారా శంకరయ్య,డైరెక్టర్లు దండు లింగయ్య,ఉప్పుల రవీందర్ రెడ్డి,పన్నాల కృష్ణారెడ్డి,మేడి లక్ష్మమ్మ,ఊదరి అంజయ్య,సంఘ సెక్రెటరీ చిక్కుల వెంకటయ్య,సిబ్బంది దండు స్వామి ,చిక్కుల రాము తదితరులు పాల్గొనారు.

# హుజూర్ నగర్ వార్త

## ఆలయ అభివృద్ధికి సహకారంగా...

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 10*

నార్కట్‌పల్లి కుంచలాయగుట్ట శ్రీ అభయాంజనేయ స్వామీ వారి దేవస్థానం అభివృద్ధి,అదే విధంగా హనుమాన్ భారీ విగ్రహ నిర్మాణం,గోశాల తదితర నిర్మాణాలకు తమ వంతు సహకారంగా పట్టణానికి చెందిన బండారు గణేష్ సారిక డ్రెస్సెస్ నిర్వాహకులు బండారు సందీప్ తన తండ్రి కీ,శే బండారు శ్రీనివాస్ జ్ఞాపకార్థం 800 బస్తాలు సిమెంట్ సహాయం అందజేసి తన భక్తిని చాటుకున్నారు.అభయాంజనేయ స్వామీ గుట్ట అభివృద్ధి కమిటీ తరుపున దాతలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

*నార్కట్‌పల్లి ప్రబాతవార్త మార్చి 10*



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సోమవారం ప్రారంభించారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన త్రాగునీటిని అందించాలని నిర్వాహకులకు సూచించారు.అంతకుముందు గ్రామంలో యాదవ కుటస్థుల ఆరాధ్యదైవమయిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మేడపైన ఐలయ్య పెద్దగొల్ల, ఉగ్గేపల్లి ఆంజనేయులు, గద్దగూటి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లగొర్ల లింగయ్య, బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి,

## ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వాలు

*చిట్యాల రూరల్, మార్చ్ 10, ప్రభాతవార్త :*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించి... పాలిస్తున్నారని సీపీఎం మండల కమిటీ సభ్యులు పంది నరేష్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆగ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను నేరుగా కలిసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెలిమినేడులో అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన, దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి సాంబయ్య, దేశగోని లింగస్వామి, గోలి సాయికిరణ్, నేర్లకంటి కృష్ణారెడ్డి, అరూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి, నల్లా పన్నులను చెల్లించాలి: మున్సిపల్ కమిషనర్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:*

హాలియా మున్సిపాలిటీలోని గృహ యజమానులంతా 2024 25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున గృహ యజమానులు అందరూ తమ ఇంటి ఆస్తి, నల్లా పన్నులను చెల్లించాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు. సోమవారం ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్నులను వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తి, నల్లా పన్నులను చెల్లించిన యెడల నల్లా కనెక్షన్ తొలగించి మీ యొక్క ఆస్తిని జప్తు చేసి మీపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# పల్లె దవాఖానలో ప్రజలకు మేలైన సేవలు

ఇల్లంతకుంట, ప్రభాతవా



పల్లె దవాఖానలోనే ప్రజలకు మరింత సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఆర్ రజిత పేర్కొన్నారు.మండల కేంద్రములో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభోత్స వ కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పల్లె దవాఖానను ఆమె ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య సేవలు ఇక నుండి పల్లె దవాఖాన లో అందుబాటులో ఉంటాయని సూచించారు.మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా పల్లె దవాఖానలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్న పాటి జ్వరాలకు ప్రయివేట్ వైద్యులను ఆశ్రయించి వేలకు వేలు ఖర్చు పెట్టకుండా, ప్రభుత్వం ద్వారా అందించే సేవలు వినియోగించుకోవాలని అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంపత్ కుమార్,జీవనజ్యోతి,హెచ్ఈవో బండిపల్లి రమణ, సూపర్ వైజర్ రమణ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిరాహారదీక్ష చేస్తున్న రైతులకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం

ఇల్లంతకుంట, ప్రభాతవా



మ్తండలములోని పెద్దలింగాపూర్ లో రిలే నిరహారదీక్ష చేస్తున్న రైతులకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం సంఘీభావం ప్రకటించారు.అనంతరం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీటి కోసం గత వారం రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న రైతులను ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు.రైతుల కన్నీళ్లు తుడవాల్సి న అవసరం స్థానిక ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. రైతులను పరామర్శించే సమయం ఎమ్మెల్యేకు దొరకడం లేదా అని ఎద్దేవా చేశారు. రంగ నాయక సాగర్ నుండి వచ్చే ఎల్ఎం6 కాలువ కోసం ఆర్థిక శాఖ ద్వారా 1.25 కోట్ల ఫైనాన్స్ క్లియరెన్స్ చేయించక పోవడం భాదా కరమన్నారు.అన్నపూర్ణ, మధ్యమానేరు, రంగనాయక సాగర్ నుంచి తెలంగాణలోని కోటి ఎకరాలకు సాగు నీరు అందిస్తున్న ఇక్కడి రైతులకు నీళ్లు కారువయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గములోని ఇల్లంతకుంట, గన్నేరువరం, బెజ్జంకి మండలాల్లో కాల్వలు తవ్వించి లక్ష ఎకరాలకు గత ప్రభుత్వం సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని, రైతుల కన్నీళ్లు తుడవాల్సి న హక్కు ఎమ్మెల్యే కు ఉందని సూచించారు. ఇటీవల పెద్దలింగాపూర్ లో మరణించిన ల్యాగల రాజయ్య, శీలం రజనీకాంత్ కుటుంబాలను రసమయి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్,ఎండిసాదుల్ ,పర్శరామ్, దేవేందర్ రెడ్డి ,అంతగిరి భాస్కర్ ,దయ్యాల మహేష్ ,కొట్టె వెంకన్న ,దయ్యాల మధు ,కాసుపాక దుర్గయ్య ,చదువాల సతీష్ ,బాలా గౌడ్ ఉన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ

ముస్తాబాద్ మార్చ్ 10 ప్రభాత వా



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు గూడెం గౌడ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం గౌడ సంఘం నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బడుగు, బల హీన వర్గాల ప్రజలను వేధించి న వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయ మని కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పరకాల అంజా గౌడ్. ఉపాధ్యక్షుడు లింగంపల్లి దేవ గౌడ్. లింగంపల్లి ఎల్లా గౌడ్. లక్ష్మీ మ్రపతి గౌడ్. మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ రావు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు. మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య. మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు మాజీ ఉప సర్పంచ్ శాద శ్రీనివాస్. వివిధ పార్టీ నేతలు బాలయ్య కుర్ర సావిత్రి. గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్ గౌడ్ దుర్గా ప్రసాద్ గౌడ్ అక్షయ గౌడ్ అజయ్ గౌడ్ దిలీప్ గౌడ్ స్వామి గౌడ్ నాయకులు గౌడ సంఘం కుల బాంధవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు డప్పులతో ర్యాలీగా తరలివెళ్లి తహసిల్దార్ లగిశెట్టి భూపతికి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కాకముందే గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ మొదలైన ఉద్యోగ ఫలితాలు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వము అన్యాయానికి పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా మాదిగ ఉపకులాలకు, ఎస్సీ వర్గీకరణ కోరుకున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణను తక్షణం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఉద్యోగ నియామకాలు చేపట్టకూడదని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నరేష్ వర్మతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రామాలయాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి ప్రాచీన శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి జనార్దన్ రావు సోమవారము సందర్శించారు. ఆలయంలో స్వామివారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ చరిత్రను అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. వీరితో మండల విద్యాధికారి సంటి గంగారం, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, పంతుల వారి శంకర్, పొన్నాల బాల్ రెడ్డి, బాలకిషన్ లతోపాటు ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్, కమిటీ సభ్యులు కిషన్, విజేందర్రెడ్డి, అక్క పెల్లి బాలయ్య, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.



# బీసీ సాధికారిత సంఘం బలోపేతానికై కమిటీల ఏర్పాటు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా



బీసీ సాధికారిత సంఘం పక్షాన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు. సంఘం కార్యాలయాన్ని నరేందర్ ప్రారంభించారు, నూతన కమిటీలను ఉద్దేశించి పొలాస నరేందర్ గారు మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. నిధులను బడ్జెట్లో కేటాయించాలని , బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్, జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జే శివరామ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార, జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్, బీసీ నేత కందుకూరి రామ, జక్కని రవి, యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్ వెల్దండి సాయి కృష్ణ మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కావ్య ప్రమీల , ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ, కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయన్నారు.ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

*. నూతనకల్.. మార్చి10 ప్రభాతవార్త*

..మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరు చేసిన 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శాసనసభ్యుల ఆదేశానుసారం సోమవారం పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఉప్పుల పాపయ్య,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, దేవరకొండ సాయి,లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మడ్డి లింగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల ఏకసాయిలు, దేశపంగు



ఎల్లయ్య,మురళి, ఉప్పులగంగయ్య,మల్లయ్య, ఎలమంచి,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తిరుగమాల పరమేష్,నాగయ్య, మహేష్,లింగయ్య,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కళాజాతులచే ప్రదర్శన

*తిరుమలగిరి మార్చి 10 ప్రభాతవార్త.*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలి సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని జలాల్ పురం గ్రామపంచాయతీలో నిర్వహించిన కళా ప్రదర్శనను ప్రదర్శించారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలి అదేవిధంగా యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని వారన్నారు భవిష్యత్తును ఆగం చేసుకోకూడదు అంటూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని వారు తెలిపారు అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా



సారా నియంత్రణ పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీంన

*రాజాపేట, మార్చి 10ప్రభాతవార్త.*

మర్కుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాముల చలివేదంలో వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు భక్త బృందం సోమవారం వేకువజామున నగర సంకీర్తన నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, సంగమేశ్వర ఆలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం( మఠం), పుట్ట హనుమాన్, హనుమాన్ దేవాలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంల దర్శనం చేసుకుంటూ నగర సంకీర్తన "హరే రామ నామ జప యజ్ఞం"తో కొనసాగింది. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ బావానంద అష్టకం సామూహికంగా పటించారు. ఆలయంలో కొలువైన



దేవత మూర్తులకు పూలమాలల అలంకరణ ప్రత్యేక పూజలు జరిగాయి. తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, నాల్ల శేఖర్, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులున్నారు. మండలంలోని రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో కూడా నగర సంకీర్తన జరిగింది.

# బాధ్యతల స్వీకరణకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు

*రాజాపేట, మార్చి 10ప్రభాతవార్త.*

రాజపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు అశోక్ గౌడ్ సోమవారం బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాజపేట మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. "బిజెపి జిందాబాద్, అశోక్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. మొట్ట మొదటిసారిగా రాజపేట మండలానికి ప్రధాన పార్టీ మగ్గాలు లభించాయని అది క్రమశిక్షణ గల బిజెపి పార్టీకే సాధ్యమైందన్నారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా అశోక్ గౌడును



శాలువాలో పుష్పగుచ్చాలో పూలదండలతో సత్కరించి అభినందించారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాజీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి తన అనుచర వర్గంతో బిజెపి పార్టీలో చేరారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

### భారాస రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగడి మహేందర్రెడ్డి

*ఆలేరు మార్చి 10 ప్రభాతవా*

రైతుల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని భారాస రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. ఆలేరు మండలం గుండ్లగూడెం, శివ లాల్ తండా,, శ్రీనివాసపురం గ్రామ లలో సోమవారం రైతులతో కలిసి ఎండిన వరి చేనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. నియోజకవర్గంలో విద్యుత్ లోవోల్టేజీతో పాటు.. సకాలంలో సాగు నీరందక వేలాది ఎకరాల్లో వరిచేలు ఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ మోటార్లు, నియంత్రికలు కాలిపోతున్నాయన్నారు. పదేండ్ల బారాస పాలనలో లేని లోవోల్టేజీ సమస్య 15నెలల కాంగ్రెస్ పాలనలో ఎందుకు వచ్చింతో ప్రజలకు స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళేశ్వరం జలాలు వదిలితే కేసీఆర్ కు పేరు వస్తుందన్న అక్కసుతోనే నీటిని వదలడం లేదన్నారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి,. ఎండిన పంటలకు ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలన్నారు. శ్రీనివాసపురంలో వారానికి రెండు సార్లు మాత్రమే తాగునీరు సరఫరా అవుతోందని, ఈవిషయంలో అధికార యంత్రాంగం నిరక్ష ్యల్లి వీడాలన్నారు. ఆయా గ్రామాలలో పంటలు ఎండిపోయిన పలువురు రైతును పరామర్శించారు.ఈ కార్యక్రమం లో , పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, భారాస మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, ఆలేరు మున్సిపల్ మాజి చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజి సర్పంచులు ఏసిరెడి మహేందర్రెడ్డి, కోటగిరి పాండరి,సింగల్ విండో డైరెక్టర్ అరె మల్లేశం, బిసు కృష్ణంరాజు, కోరుకొప్పుల కిష్టయ్య కందుల రామన్, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



# అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీ ఈయడం హర్షం

*తిరుమలగిరి ప్రభాతవార్త.*

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కి విధేయులు రాహుల్ గాంధీ అత్యున్నత సన్నిహితుడు సామాజిక ఉద్యమ నేత మన ప్రియతమ నాయకులు అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు సోమవారం నాడు నామినేషన్ వేసినందుకు తిరుమలగిరి మండల మాల మహానాడు మండల అధ్యక్షులు గంట సందీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఉన్నా ఎక్కడ వెనుకడుగు వేయకుండా ఏ మాత్రం భయపడకుండా తన సొంత ఆలోచనలతో గర్జించి సింహముల తన మాటలని 10 సంవత్సరాలు గర్జించాడు అన్నారు అభయ హస్తంలో ఆలు పెరగని పోరాట యోధుడు ఆయనకు సాటి ఎవరూ లేరు చెప్పడానికి ఒక నిదర్శనం అన్నారు. ఒక రాజకీయ పదవిని పొందడం తెలంగాణ మాల మహానాడు ప్రజలకు చాలా గర్వకారణం అన్నారు.

# అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

*తుంగతుర్తి. మార్చి 10. ప్రభాతవార్త*



అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు అన్నారు సోమవారం అన్నారం గ్రామంలో అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అండెం వెంకట్ రెడ్డి రజిత గ్రామంలోని జిల్లా పరిష ఉన్నత పాఠశాలలో 14 లక్షల రూపాయల వ్యయంతో డైనింగ్ హాల్ నిర్మాణం ప్రాథమిక పాఠశాలలో 8 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం ఎస్సీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో 40 వేల రూపాయలతో పిల్లలకు ఆట వస్తువులు అందజేయడం జరిగిందని అన్నారు ప్రతి ఒక్కరూ సేవ భావం కలిగి ఉండి గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు ఈ సందర్భంగా అండెం ఫౌండేషన్ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా. మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు. జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్. ఉప్పుల లింగయ్య. పూసపల్లి శ్రీనివాస్. బిక్షం. ఉప్పలయ్య. రమేష్. రఫిక్. తదితరులు పాల్గొన్నారు

# రాజపేటలో హరే రామ నామ జప యజ్ఞం

*రాజాపేట, మార్చి 10 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో హరే రామ నామ జప యజ్ఞం నిర్వహించారు. అదరాసుపల్లి శ్రీధర శర్మ ఆధ్వం ్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ భజన కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, నంగునూరు రాజు , సోమసాని చంద్రం, ఆడెపు శేఖర్, చామకూర భద్రయ్య, సంధిల భాస్కర్ గౌడ్, నాళ్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కోనూరు బిక్షపతి, తదితరులున్నారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ టాలెంట్ టెస్ట్‌లో గ్రీన్ ఉడ్ విద్యార్థులకు బహుమతులు

- జాతీయస్థాయి మొదటి బహుమతి పొందిన చింతలపూడి సాన్విక ప్రజ్ఞ
- నేషనల్ స్టేట్ జోనల్ స్థాయి ర్యాంకులతో విద్యార్థుల ప్రతిభ

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



గత నెలలో ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ టాలెంట్ టెస్ట్‌లో భాగంగా రెండు విభాగాల్లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో హుజూర్‌నగర్ పట్టణంకు చెందిన గ్రీన్ ఉడ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ, రాష్ట్ర, జోనల్ స్థాయి అవార్డులతో సంచలనం సృష్టించారు. విద్యార్థులకు హైద్రాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో టాలెంట్ టెస్ట్ బహుమతులను నిర్వాహకులు ప్రదానం చేశారు. పాఠశాలలో సెకండ్ క్లాస్ చదువుతున్న చింతలపూడి సాన్విక ప్రజ్ఞ జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్‌ను, థర్డ్ క్లాస్ చదువుతున్న సిహెచ్.అరూష్‌రెడ్డి జాతీయ స్థాయిలో 10వ ర్యాంక్, టెన్త్ క్లాస్ చదువుతున్న కె.జాలా ఆదిత్య రాష్ట్ర స్థాయి లో 8వ ర్యాంక్, సిక్స్ క్లాస్ చదువుతున్న పి.సారిక జోనల్ స్థాయిలో 5వ ర్యాంక్‌తోపాటు కె.ప్రహర్ష, జి.రిషికలు ఈ టాలెంట్ టెస్ట్‌లో అవార్డులు సాధించడం జ రిగిందని పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత మర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందిం చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి.కృష్ణారావు,ప్రధానోపాధ్యాయులు రాజారె డ్డి,ఉపాధ్యాయినిలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపిన సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



ప్రభుత్వ బదిలీలో భాగంగా సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా నియమించబడిన కె.నర్సింహను సోమవారం హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గంలోని ఎస్ఐలు పాల్గొని ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ నర్సింహ హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్‌ల వివరాలు, అక్కడ నమోదైన కేసుల వివరాలను సిఐని అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ మృతి

- రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందిన శ్రావణ్‌కుమార్

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని కోర్టు ఎదుటప్రధాన రహదారిపై జరిగిన రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కస్తాల శ్రావణ్‌ను అంబులెన్స్ ద్వారా మెరుగైన చికిత్స కోసం ఖమ్మంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు బంధువులు, స్నేహితులు తెలిపారు. కాగా రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ మృతి పట్ల రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. శ్రావణ్ మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తమ సంతాప సందేశాన్ని పంపారు.శ్రావణ్ మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,బంధువులు,స్నేహితులు పెద్ద ఎత్తున శ్రావణ్ నివాసానికి చేరుకొని ఆయన మృతిపట్ల సం తాపం తెలిపారు. అంత్యక్రియలు మంగళవారం నిర్వహించే అవకాశం ఉన్నట్లు బంధువులు, పార్టీ నాయకులు తెలిపారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాస్

- నియామకపత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మున్నూరు కాపుసంఘం నాయకులు ధూళిపాల శ్రీనివాస్‌రావును మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్ సోమవారం హైద్రాబాద్‌లోని కార్యాలయంలో నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్ మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న శ్రీనివాసరావును రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. మున్నూరుకాపు సంఘంకు ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా కార్పొరేషన్ ఫండ్‌రూ.3 వేల కోట్లు, అలాగే జిల్లా కేంద్రంలో 2 ఎకరాల భూమి బాల బాలికల హాస్టల్ కోసం వెంటనే కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 40లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపులను ఇటీవల బిసి కులగణనలో తప్పుడు నివేదికలతో 13 లక్షలే ఉన్నట్లు చెప్పడం సరికాదని అన్నారు. మున్నూరుకాపు సంఘం ఐక్యత, బలం నిరూపించడం కోసం త్వరలో హైద్రాబాద్‌లో ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల శ్రీ నివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్ష, కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ మున్నూరు కాపుల బలోపేతాని కి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదినేని రాజేందర్,హైద్రాబాద్ నగర అధ్యక్షులు మహేందర్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు,సినీ నటుడు ఆవుల కిరణ్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలువే చెల్లించాలి

*గరిడేపల్లి,మార్చి10, ప్రభాతవార్త :*



మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు కొండ సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. గరిడేపల్లి లో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు.వేతనాలు లేకున్నా పంచాయతీ కార్మికులు తమ విధులను మూడు నెలలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికుల సేవలను గుర్తించి ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని కోరారు.పంచాయతీ కార్మికులకు వేతనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ కార్మికులను తమ విధులను కాకుండా ఇతర పనులకు కూడా ఉపయోగిస్తున్నారని ఈ విషయంలో ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు కేటాయించిన పనులను చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.దీంతోపాటు జీవో నెంబర్ 51ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తక్కువ వేతనాలతో పంచాయతీ కార్మికులు వెట్టిచాకిరి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సేవలను గుర్తించకపోవడంతో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే పంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని ఆయన కోరారు.

## ఆస్తి, నల్లా పన్నులను చెల్లించాలి

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:*

హాలియా మున్సిపాలిటీలోని గృహ యజమానులంతా 2024 25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున గృహ యజమానులు అందరూ తమ ఇంటి ఆస్తి, నల్లా పన్నులను చెల్లించాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు. సోమవారం ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్నులను వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తి, నల్లా పన్నులను చెల్లించిన యెడల నల్లా కనెక్షన్ తొలగించి మీ యొక్క ఆస్తిని జప్తు చేసి మీపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## చౌటుప్పల్ వార్త



## సావిత్రిబాయిపూలేను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలి

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*



సావిత్రిబాయిపూలేను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ అన్నారు.సోమవారం మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డులోని నేతాజీ మెమోరియల్ 128వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అమె చిత్రపటానికి బిసి సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా, బిసి సంఘంనాయకులు చేగొండి మురళీయాదవ్‌లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ప్రదానోపాధ్యాయులు భీమ్లానాయక్, ఉపాధ్యాయులు అలివేలు, నూరి, సునీత, కళ్యాణి, జబీన్, శ్యామూల్, వసంత, శోభ, సత్యం, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి శంకర్‌నాయక్‌కు అభినందనలు

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమవారం నామినేషన్ వేసిన కేతావత్ శంకర్‌నాయక్‌ను హైద్రాబాద్‌లోని అసెంబ్లీహాల్‌లో మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో విధేయతకు గుర్తిం పునిస్తారనేది శంకర్‌నాయక్ ఎమ్మెల్సీగా ఎంపిక నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, నాయకులు ఇజ్రాయిల్, వంకాయలపాటి చలపతిరావు, సజ్జల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకారంగా...

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 10*

నార్కట్‌పల్లి కుంచలాయగుట్ట శ్రీ అభయాంజనేయ స్వామీ వారి దేవస్థానం అభివృద్ధి,అదే విధంగా హనుమాన్ భారీ విగ్రహ నిర్మాణం,గోశాల తదితర నిర్మాణాలకు తమ వంతు సహకారంగా పట్టణానికి చెందిన బండారు గణేష్ సారిక డ్రెస్సెస్ నిర్వాహకులు బండారు సందీప్ తన తండ్రి కీ,శే బండారు శ్రీనివాస్ జ్ఞాపకార్థం 800 బస్తాలు సిమెంట్ సహాయం అందజేసి తన భక్తిని చాటుకున్నారు.అభయాంజనేయ స్వామీ గుట్ట అభివృద్ధి కమిటీ తరుపున దాతలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.



## జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు పుట్టగూడెం విద్యార్థి ఎంపి

రాజాపేట, మార్చి 10 ప్రభాతవార్త



రాజాపేట మండలం పుట్ట గూడెం గ్రామానికి చెందిన భూక్య ప్రసాద్ హైదరాబాదులో జరిగిన తెలంగాణ అసోసియేషన్ ఛలో ఇండియా మోంటెoట్ సైక్లింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనచపడి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పుట్టగూడెం గ్రామస్తులు వివరాలు చెప్పారు. సిద్దిపేట స్కూల్ లో చదువుతున్న భూక్య ప్రసాద్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడిగా తెలిపారు. ఆయన ప్రతిభ పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు

## రెడ్డి చెరువుకు కాలువల ద్వారా నిరందించాలి

మార్చి 10 ప్రభాతవార్త



రాజపేట మండలం సింగారం రెవెన్యూ పరిధిలోని రెడ్డి చెరువు కి కాలువ ద్వారా గాని పైప్ లైన్ ద్వారా గాని నీరు అందిస్తే నాలుగు గ్రామాల పరిధిలోని గ్రౌండ్ వాటర్ పెరిగి పొలాలు పారే అవకాశం ఉంటుందని రైతు గుర్రాల నరేష్ వివరించారు. సోమవారం ఆయన వివరాలు చెబుతూ కొత్తజాల, పాతజాల ,కురారం ఇలా కొలనుపాక వరకు వాగు వివిధ గ్రామాలకు గొలుసుకట్టు చెరువులుగా ఉన్నాయని, రెడ్డిచెరును అభివృద్ధి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. పాలకులు ఈ విషయాన్ని గ్రహించాలని, రెడ్డి చెరువు ప్రస్తుత విస్తీర్ణం ఒక హెక్టార్ గా ఉంది దానిని కనీసం ఐదు హెక్టార్లుగా విస్తీర్ణం పెంచితే రైతులకు త్రాగునీరు సాగునీరు అందించి మంచి చేసిన వారు అవుతారన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయని, ఎన్ని బోర్లు వేసినా నీరు రావడం లేదని, కొన్ని వందల కుటుంబాల భవిష్యత్తు రెడ్డి చెరువుపై ఆధారపడి ఉందని చెప్పారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి సాగు నీరు వచ్చే విధంగా చేస్తారని ఆశిస్తూ ఉన్నామన్నారు.

## రాజపేటలో జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజాపేట, మార్చి 10జాపేట

కొత్త కాలనీ లో షాపురం యాదమ్మ మృతి చెందగా కుటుంబనికి సోమవారం జై శ్రీరాం ఫౌండేషన్ 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో చెలమపల్లి లక్ష్మన్ ,సంగం మధు, ఎక్కలదేవి శ్రీహరి, కొన్ని విజయ్, కోయ మధు, సిరిపంగా నర్సింలు, రవి, రమేష్ కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

.ఆలేరు మార్చి 10ప్రభాతవార్త

జర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులచే ధూం దాం కార్యక్రమం విజయం చేయాలని కోరుతూ సోమవారం పట్టణం లో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చింత సిద్ధి ఉన్న కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరిగే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ, గడ్డం రాజు, దళిత సంఘాల నాయకులు సంగి స్వామి, మిద్దపాక రత్నాకర్, భీమగాని నర్సింహులు, నల్లమస కృష్ణ , గ్యార సూరి, చింతకాయల రవి, తదితరులు పాల్గొన్నారు



## అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

తుంగతుర్తి. మార్చి 10. ప్రభాతవార్త



అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు అన్నారు సోమవారం అన్నారం గ్రామంలో అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అండెం వెంకట్ రెడ్డి రజిత గ్రామంలోని జిల్లా పరిష ఉన్నత పాఠశాలలో 14 లక్షల రూపాయల వ్యయంతో డైనింగ్ హాల్ నిర్మాణం ప్రాథమిక పాఠశాలలో 8 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం ఎస్సీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో 40 వేల రూపాయలతో పిల్లలకు ఆట వస్తువులు అందజేయడం జరిగిందని అన్నారు ప్రతి ఒక్కరూ సేవ భావం కలిగి ఉండి గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు ఈ సందర్భంగా అండెం ఫౌండేషన్ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా. మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు. జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్. ఉప్పుల లింగయ్య. పూసపల్లి శ్రీనివాస్. బిక్షం. ఉప్పలయ్య. రమేష్. రఫిక్. తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

భువనగిరి, మార్చి 10 ప్రభాతవార్త;



వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 60 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 40, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5, మున్సిపాలిటీ 4, ఏ.డి హ్యాండ్లూమ్ 2 ,జిల్లా పంచాయితీ 2 , హౌసింగ్ , ఏడి మత్యశాఖ , వ్యవసాయ ,శిశు సంక్షేమ ,జిల్లా మార్కెటింగ్ , ఎస్సీ ట్రాన్స్ కో , వైద్యశాఖ , కు ఒక్కొకటి చొప్పున ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య

రామన్నపేట, మార్చి 10 ప్రభాతవార్త

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మోటే నరసింహ (50) గ్రామంలో 14 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నాడు. ఈ క్రమంలో భూగర్భ జలాలు అడుగంటడంతో ఉన్న బోర్లు సరిగా పోయకపోవడంతో ఇప్పటికే 5ఎకరాలు వరి పైరు ఎండి పోవడంతో, పెట్టుబడికి తెచ్చిన అప్పు ఎలా చెల్లించాలో తెలియక గత పది రోజుల నుండి మానసిక ఆందోళన చెందుతున్నాడని తెలిపారు. తెచ్చిన అప్పు ఎలా చెల్లించాలో తెలియక మానసిక ఆందోళన గురై వ్యవసాయ పొలంలో సోమవారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య మోటే కళమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ ఉపాధ్యక్షులుగా యుగంధర్, మండల అధ్యక్షులు గా పురుగుల మల్లేష్ లు నియామకం

గుండాల, మార్చి 10 ప్రభాతవార్త





సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులుగా గౌలికా ర్ యుగంధర్ ను, గుండాల మండల అధ్యక్షులు గా తుర్కలశాపురం గ్రామానికి చెందిన పురుగుల మల్లేష్ లు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు భూపతి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండం నాగరాజు ల అధ్వర్యంలో గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తమ పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎదురెదురుగా రెండు బైకులు ఢీ ఒకరు అక్కడికక్కడే మృతి

గుండాల, మార్చి 10 ప్రభాతవార్త

: ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయి మరో వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లిన సంఘటన సోమవారం సాయంత్రం గుండాల మండలం పాచిల్ల గ్రామ రెవెన్యూ శివారులో చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుండాల మండలం వస్తా కొండూరు గ్రామానికి చెందిన సుంకరబోయిన మహేష్(30) వస్తా కొండూరు నుంచి గుండాల వైపు వస్తుండగా ఇదే మండలంలోని వంగాల గ్రామానికి చెందిన చిప్పలపల్లి శంకర్ గుండాల నుంచి వంగాల వైపు వెళుతుండగా పాచిల్ల రెవెన్యూ శివారులో ఎదురెదురుగా బైకులు ఢీకొన్నాయి .ఈ ప్రమాదంలో సుంకరబోయిన మహేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. చిప్పలపల్లి శంకర్ పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక పోలీసులు హుటాహుటిన మెరుగైన వైద్య సేవలను నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు .మృతిచెందిన మహేష్ మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు మార్చి 10 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు,వి శేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి తోపాటు ధర్మకర్తలు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ ఎస్‌పి రంగనాధ్‌కు అభినందనలు తెలిపిన శ్రీనివాస్

మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా పూర్వ పోలీస్ అధికారి, ప్రస్తుత హైడ్రా కమిషనర్‌కు విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్అభినందనలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన దళిత యువకుడు ప్రణయ్ పరువు హత్య కేసును సమర్థవంతంగా పరిశోధించి నిందితులకు శిక్షలు పడడంలో సమర్థవంతంగావ్యవహరించిన అయనను కలిసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# ప్రజా కళలను బ్రతికించాలి

## - కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం పెరగాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*

కనుమరుగు అవుతున్న ప్రజా కళలను బ్రతికించుకోవలసిన అవసరం ఉందని స్పందన నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మినారాయణబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజా భవన్‌లో స్పందన నాట్య కళామండలి ఆధ్వర్యంలో రంగస్థల కళలను ప్రోత్సహిస్తున్న కళాకారులను, కళాభిమానులను కొట్టు లక్ష్మినారాయణబాబు- ధనలక్ష్మి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొట్టు లక్ష్మినారాయణ బాబు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంగా స్పందన నాట్య కళామండలి ద్వారా జానపద, పౌరాణిక, సాంఘిక నాటకాలను ప్రదర్శిస్తూ కళలను బ్రతికించుకుంటున్నట్లు తెలిపారు. తమకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య,పాలేటి రామారావు,కంబాల శ్రీనివాస్, చిమట సైదులు,గోపనబోయిన వెంకటేశ్వర్లు,కోలా శ్రీనివాస్,సమ్మెట సుబ్బరాజు,ఇందిరాల శ్రీనివాస్,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,గోపు చెలీనమ్మ,అన్నెం పాపిరెడ్డి,పోతు రాజు రమేష్,వంకాయల పద్మ,మాస్టర్ కొండలు,కొట్టు రాము,రౌతు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విధేయతకే పట్టం

## అద్దంకిని వరించిన ఎమ్మెల్సీ

## కాంగ్రెస్ శ్రేణులు అంబరానంటిన సంబరాలు

## ఉద్దండ నేతల మధ్య నామినేషన్ దాఖలు

*భువనగిరి, మార్చి 10 ప్రభాతవార్త:*





విధేయతకు పట్టం కడుతూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటనను చేసింది.. దశాబ్దాల తరబడి పార్టీని నమ్ముకొని ప్రతిపక్షాల విమర్శలకు చెక్కు పెడుతూ రా జకీయ ప్రస్తావనాన్ని కొనసాగిస్తున్న అద్దంకి దయాకర్ కు ఎట్టకేలకుఫలితం దక్కింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిఅద్దంకిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారుచేసినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ప్రకటించారు. సోమవారం ఏకంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉద్దండ నేతల మధ్య ఎమ్మెల్సీ అభ్యర్థిగా అద్దంకి దయాకర్ నామినేషన్ దాఖలు చేశారు. .ఈ సందర్భంగా అద్దంకి రాజకీయ ప్రస్థానంపైప్రత్యేక కథనం.సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలం నెమ్మికల్ గ్రామానికిచెందిన అద్దంకి దయాకర్ ఎం.కామ్, ఎం సి ఎ, ఎల్ఎల్బీ,పిహెచ్.డి చదివి డాక్టర్ పట్టా పొందారు. టిపిసిసి ప్రధాకార్యదర్శి టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధిగా విధులునిర్వర్తించారు. జాతీయ మాలమహానాడు వ్యవస్థాపకులుగాఉన్నారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ) లోఅధికార ప్రతినిధి పనిచేశారు. ప్రస్తుతం ఇండియన్ ఫైల్స్‌సినిమా విడుదల సిద్ధంగా ఉంది. ఇక రాజకీయ జీవితం2014 లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రెండుసార్లు ఓడినా..తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీతోతన అసలైన రాజకీయంప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల్లోతుంగతుర్తి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా 2014, 2018లో పోటీచేసి ఓడిపోయారు. 1,847 ఓట్లతో, 2,379 స్వల్ప ఓట్లేడాతో ఓటమిపాలైన ఆయనకు 2023లో టికెట్ దక్కలేదు.పార్టీకి బలమైన గొంతు..అయితే రేవంత్ సర్కార్ లో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగాకాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుగా ఉన్నా అద్దంకి దయాకర్ కుఎమ్మెల్సీ అవకాశం ఇవ్వడంపై సర్వత్రా హర్షంవ్యక్తమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లోనే తుంగతుర్తి ఎమ్మెల్యేగాటికెట్ వస్తుందని ఆశించిన అద్దంకికి నిరాశ ఎదురైంది.అప్పటి నుంచి వరుసగా నిరాశలే. కంటోన్మెంట్ ఉపఎన్నివేళ,ఆ తర్వాత ఎంపీల



ఎన్నికల సమయంలో, మరోసారిఎమ్మెల్సీల ఎన్నికల్లో ప్రతిసారి మొండిచేయి ఎదురైంది.చివరగా కార్పోరే షన్ ఛైర్మన్ పదవి అయినా ఇస్తారనిఆశించినా ఆది కూడా దక్క కపోవడంతో అతని స్థాన అద్దండి వర్గం ఆందోళన వ్యక్తంచేసింది. ఇటువంటి ప్రస్థానంలో రేవంత్ రెడ్డి విధేయతకు పట్టం కడుతూ నమ్ముకున్న అనుచర వర్గానికి పెద్దపీట వేశారని, క్షేత్రస్థాయిలోని కాంగ్రెస్ శ్రేణులు అంబరాన్ని అంటినా సంబరాల్లో వ్యక్తం అవుతున్నాయి. కాగాదయాకర్ మునుగోడు నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాగంగా చండూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో ఆయకోమటిరెడ్డి సోదరులను ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకటరెడ్డినిపార్టీలో ఉంటే ఉండు.. లేకపోతే లేదన్నట్లుగా మాట్లాడివ్యాఖ్యలు కొంత వివాదాస్పదమయింది. ఆయన వాడిన పదాలపైపార్టీలో తీవ్ర విమర్శలు రావడంతో కోమటిరెడ్డి అభిమానులుటీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేయడ ంతోక్రమశిక్షకమిటీ ఛైర్మన్ చిన్నారెడ్డి అద్దంకి దయాకర్ కు షోకాజ్ నోటీసుజారీ చేయగా ఈ నోటీసులు అందుకున్న తరువాత దయాకర్‌స్పందిస్తూ తాను ఏదో ఆవేశంలో నోరు జారి అలామాట్లాడానని తాను వ్యాఖ్యలనుఉపసంహరించుకుంటున్నట్లు తెలిపి వెంకట్ రెడ్డికివ్యక్తిగతంగా బేషరతుగా క్షమాపణలు చెప్పాడు. ఆనాటి నుంచి అద్దంకి రాజకీయ ప్రస్థానం ముగిసినట్లేనని కొంత ప్రచారం జరిగినప్పటికీ ప్రస్తుతం ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కోటరీలో చురుకైన పాత్ర పోషిస్తూనే ప్రతిపక్షాల విమర్శలకు దీటైన జవాబిస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల నాటి నుంచి అద్దంకి దయాకర్ కు అనేక అవకాశాలు అంది వచ్చినప్పటికీ కొన్ని రాజకీయ సమీకరణాల నేపథ్యంలో రేవంత్ రెడ్డి చాకచక్యంగా వ్యవహరిస్తూ సరియైన సమయంలో అద్దంకికి గోల్డెన్ అవకాశం అందివ్వడంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని గడ్డు కాలంలో పార్టీని బతికించుకోవడానికి చేస్తున్న శ్రమ ఎప్పటికీ వృథాగా పోదనడానికి నిలువెత్తు నిదర్శనం అద్దంకి దయాకర్ రాజకీయ ప్రస్తావననే. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ పేరు అధికారికంగా ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఒక వర్గం జీర్ణించుకోవడం లేదన్న విమర్శలు, గుసగుసలు వినిపిస్తున్నాయి

# ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నరసింహ

## గౌరవ వందనముతో స్వాగతం ప్రజలకు

## అందుబాటులో ఉండి సేవలందిస్తాం

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట )*



సూర్యాపేట జిల్లా ఎస్పీగా కె నరసింహ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు డీఐజీ సన్ ప్రీత్ సింగ్ నుండి ఎస్పీగా నరసింహ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్పీ నీ అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, దీఏశి లు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు మట్టయ్య, నరసింహ చారి, తివీ మంజు భార్గవి, పుష్పగుచ్చాలు అందించి స్వాగతం తెలిపి శుభాకాంక్షలు తెలిపినారు.సూర్యాపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎస్పీ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, పౌరుల రక్షణ కు అధిక ప్రాధాన్యమిస్తూ జిల్లా పోలీస్ శాఖ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి విలువైన పోలీస్ సేవలు వేగంగా అందిస్తామని అన్నారు. చైన్ సిస్టమ్ వ్యాపారం మోసపూరితమైనదని ఇలాంటి వ్యాపారం చేసే వారిపై సమాచారం ఇవ్వాలి, బాధితులు పిర్యాదు చేయాలని కోరారు.అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డిఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మట్టయ్య, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, దిదిళీ ఇన్స్పెక్టర్ శివకుమార్, ది। లు రాజశేఖర్, వీర రాఘవులు, రఘువీర్ రెడ్డి, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, రజిత రెడ్డి, రాము, ళి। నారాయణ రాజు, నరసింహ, ళీ। లు, ళిళీ। లు, సిబ్బంది ఉన్నారు.

# సమాజ సేవలందిస్తున్న మహిళలకు

## లయన్స్ క్లబ్ సన్మానం

*నేరేడుచర్ల మార్చి 10 ప్రభాతవార్త*



సమాజం లో విశేష సేవలందిస్తున్న మహిళలు ను నేరేడుచర్లలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పెన్షనర్ బిల్డింగులో వివిధ రంగాలలో విశేష సేవలందిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎం సువర్ణ, జగిని నరసకుమారి, కట్టా మాధవి, ఉపాధ్యాయులు బి విజయ, సిహెచ్ ఉదయ శ్రీ, ప్రముఖ న్యాయవాది సంకర ప్రదీప్తి, ప్రముఖ వ్యాపారవేత్త నిమ్మగడ్డ అన్నపూర్ణ ప్రభుత్వం వైద్య సిబ్బంది నజీమా బేగం, ఇంపాక్ట్ ట్రైనర్ వీరవల్లి శ్రీలత , వాసవి క్లబ్ జిల్లా పిఆర్ఓ అరుణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి ల సేవలను గుర్తించి పట్టు శాలువాలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు లు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో స్త్రీలు అన్ని రంగాలలో అద్భుతాలు సృష్టిస్తున్నారని , పురుషులకు సమానంగా మహిళలు విశేష రీతిలో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ కే యూసుఫ్, ఎం జె ఎఫ్ లయన్ కట్టా శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్, క్లబ్ సభ్యులు నీలా శ్రీనివాస్ బోనగిరిఅంజయ్య ,వల్లూరి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ సుబ్బారావు,చిత్రం విశ్వనాథం, మూలగుల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, తక్కెళ్ళ నాగార్జున, ఆర్ దీప్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జిజ్ఞాస రాష్ట్రస్థాయి పోటీకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 10, ప్రభాతవార్త*

: ఉన్నత విద్యాశాఖ ( సీసీఈ) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ లో భాగంగా 2025 సంవత్సరం రాష్ట్రస్థాయి పోటీకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు డిపార్ట్మెంట్ అధ్యాపకురాలు అక్కిరాజు స్వాతి ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు పొందిన తెలంగాణ కవులు పరిశీలన అనే అంశం తో రూపొం దించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీ లకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సోమపంగు రామారావు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఐదుగురు విద్యార్థుల బృందం వెళ్లి హైదరాబాదు లోని ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టును ప్రదర్శించారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు జే. శోభన, బి. ఆకాష్, ఎస్కె. తహిసీన్,ఆర్. ఉమా, ఉమామ హేశ్వరిలను ఈ ప్రాజెక్టుకి గైడ్ అక్కిరాజు స్వాతి ని ప్రిన్సిపల్ ఎస్ రామారావు సోమవారం కళాశాలలో



అభినందించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. సునంద, ఎస్. ప్రియాంక, బి శ్రీనివాస్, ఎస్ బాలరాజు, డాక్టర్ నగేష్, బి నాగార్జున, డాక్టర్ జె. వెంకటేశ్వర్లు, వి.లక్ష్మీనారాయణ, పి.శ్రీనివాస్, నిఖిల్ వర్మ , శ్రీకాంత్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు. పాల్గొన్నారు